# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 199 | మంగళవారం 15-07-2025 | పేజీలు : 12 | వెల-3


## ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు**

**పోర్టల్‌ను రూపొందించిన ఏపీ డ్రోన్ కార్పోరేషన్**

**రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ డ్రోన్ మార్ట్ సేవలు**

టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది.



**జాతీయ స్థాయిలో తెలుగు విద్యార్థుల సత్తా**

**ఉండవల్లి నివాసంలో విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్రానికి గర్వకారణంలా నిలిచారని అభినందనలు**

## రెవెన్యూ సెక్షన్లో అడ్డగోలుగా దోచుకుంటున్న అటెండర్లు.



పల్లె వెలుగు నంద్యాల.

నంద్యాల జిల్లా రెవెన్యూ సెక్షన్లో అడ్డగోలుగా అటెండర్లు దోచుకుంటున్నారని రైతుల నుండి విమర్శలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కానాల గ్రామానికి చెందిన ఒక రైతు సీసీ నంబర్ 1407/75 సిసి తెచ్చుకోవాలని మండల సర్వేరు రైతును ఆర్డీవో కార్యాలయంలోని ఫలానా అటెండర్ ను కలిసి సిసి తీసుకోవాలని పంపడం జరిగిందని అన్నారు. రైతు ఆర్డిఓ కార్యాలయంలోని మండల సర్వేరు చెప్పిన అటెండర్ ను కలవగా, ఆర్డిఓ కార్యాలయం లోని అటెండర్ సిసి అప్పుడు ఇప్పుడు ఇస్తానని పది రోజులు నుండి తిప్పుకుంటూ ఉన్నారని రైతు తెలిపారు. కార్యాలయంలో ఫైసల్ ఇవ్వంది పనులు జరగవని గమనించిన రైతు కాస్తో, కూస్తో అటెండర్ కు పైసలు ఇస్తేనే పనులు పనులు జరుగుతాయని రైతు ఆర్డీవో కార్యాలయం లోని అటెండర్ కు పైసలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పైసలు తీసుకొని నెల రోజులు కావస్తున్న ఇంతవరకు సిసి ఇవ్వలేదని రైతు తెలిపారు.



## పత్తాలేని వానలు.. ఎండుతున్న నారుమడులు

- వరి సాగు అంచనా 2,76,500 ఎకరాలు
- నాటేసింది 38,459 ఎకరాలు
- సాగు చేసిన పత్తి 35,361 ఎకరాలు
- నాట్లు ఆలస్యమైతే దిగుబడి తగ్గే ప్రమాదం
- సాగుపై సన్నగిల్లుతున్న ఆశలు

నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే రాష్ట్రాన్ని తాకాయి. వర్షాకాలం ప్రారంభంలోనే వర్షాలు కురిశాయి. ఈసారి సాధారణం కంటే అధికంగానే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో అన్నదాతలు సాగుపై ఆశలు పెంచుకున్నారు. రోహిణికార్తె చివరలో, మ ృగశిరలో రైతులు వరినార్లు పోసుకున్నారు. ఆ నారు ఎదిగి నాటు వేయడానికి

## అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి..

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శు భాకాంక్షలు తెలిపారు. సుదీర రాజకీయ అనుభవం కలిగిన అశోక్ గజపతిరాజు, గవర్నర్‌గా రాజ్యాంగ బాధ్యతలను నిష‘గా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. “టీడీపీ సీనియర్ నాయకుడు పూసపాటి అశోక్ గజపతి రాజు గారు గోవా గవర్నర్‌గా ఎంపిక కావడం సంతోషకరం. ఆయన తమ అనుభవంతో రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను నిర్వహించి, పదవికి కీర్తి తెస్తారని ఆశిస్తున్నాను”



**గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు నియామకం**

**రాష్ట్రపతి ఆమోదముద్ర**

**అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పవన్**



## ఏయూలో అగ్రిమెంట్‌పై రచ్చ

**కాంట్రాక్టు అధ్యాపకులతో అగ్రిమెంట్‌కు అధికారుల నిర్ణయం**

**సంతకాలు చేయించే బాధ్యతను ప్రిన్సిపాల్స్‌కు అప్పగించిన వీసీ**

**అందులోని నిబంధనలపై అధ్యాపకుల ఆగ్రహం**

**సంతకం చేసేందుకు నిరాకరణ**

## మంగళగిరి అభివృద్ధికి మంత్రి లోకేష్ స్పెషల్ ఫోకస్



మంగళగిరి అభివ ృద్ధికి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పత్యేక కార్యాచరణ రూపొందించారు. మంగళగిరిలో రోడ్లపై ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని ఆదేశించారు. అధికారులు ఛాలెంజ్‌గా తీసుకుని వందరోజుల్లో చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మంగళగిరిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. స్వఛతేలో తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేలా సుమారు రూ.4.40 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను లాంఛనంగా ప్రారంభించామని చెప్పుకొచ్చారు మంత్రి నారా లోకేష్.చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారుల గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ఇవాళ(సోమవారం) ప్రారంభించారు. ఈ సందరరేగా మీడియాతో లోకేష్ మాట్లాడారు

# పత్తాలేని వానలు.. ఎండుతున్న నారుమడులు

సిద్ధంగా ఉన్నది. ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేశాయి. వాతావరణం ఎండాకాలాన్ని తలపించే విధంగా మారింది. ఎదిగిన నారు ఎండిపోయే పరిస్థితి రావడంతో నారుమడుల్లో నీళ్లు చల్లుకుంటూ బతికించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తొలకరి వర్షాలతో మొక్కజొన్న, పత్తి విత్తుకున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. విత్తిన తర్వాత వర్షాలు పడకపోవడంతో విత్తనాలు సరిగా మొలకెత్తలేదు. మొలకెత్తిన పత్తి, మొక్కజొన్న కూడా ప్రస్తుత ఎండలకు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. వర్షాభావ పరిస్థితులు జిల్లాలో సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి.

**ఫ 10 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు** జూన్ ప్రారంభం నుంచి జూలై 14వ తేదీ వరకు జిల్లాలో సాధారణంగా 220.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవుతుంది. ఈసారి 152.6 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. జిల్లాలోని 16 మండలాల్లో 10 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటుండగా ఆరు మండలాల్లో పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. జూన్‌లో ఏడు రోజులు అడపాదడపా ఓ మోస్తరు వర్షాలు కురిసి 99.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జూన్‌లో సాధారణ వర్షపాతం 124.5 మిల్లీ మీటర్లు. జూలైలో 14 రోజుల్లో సాధారణంగా 95.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 53.1 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. ఐదు రోజులు మాత్రమే ఓ మోస్తరు వర్షపాతం నమోదయింది. దీంతో జిల్లాలో పూర్తిగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

**22 శాతమే సాగు** ఈ సీజన్‌లో జిల్లాలో 2,76,500 ఎకరాలల్లో వరి, 48 వేల ఎకరాల్లో పత్తి, నాలుగు వేల ఎకరాల్లో మొక్కజొన్న, 13,045 ఎకరాల్లో కూరగాయలు, హార్టికల్చర్ సాగు, వెయ్యి ఎకరాల్లో కందులు, 150 ఎకరాల్లో వేరుశెనగ, 200 ఎకరాల్ల పెసర, 300 ఎకరాల్లో పొగాకు పంటలు సాగు కావాల్సి ఉన్నది. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు 38,459 ఎకరాల్లో మాత్రమే వరి సాగయ్యింది. 35,361 ఎకరాల్లో పత్తి, 1,682 ఎకరాల్లో మొక్కజొన్న, 126 ఎకరాల్లో కంది, 87 ఎకరాల్లో పెసర పంటలు వేశారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఈ పంటలన్నీ ఎండిపోతున్నాయి. సాగు అంచనాలో ఇది 22 శాతమే.. మరో వారం రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగితే 75,715 ఎకరాల్లో సాగు చేసిన అన్ని పంటలతోపాటు మడుల్లో నాటు వేయకుండా ఉన్న నారు కూడా ఎండిపోయే ప్రమాదం ఉన్నది.

**అడుగంటుతున్న బావులు, బోర్లు** బావుల కింద, బోరు బావుల వద్ద సాగు చేసిన పంటలను రైతులు కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. చెరువులు, కుంటల్లో నీరు చేరే విధంగా వర్షాలు కురవకపోవడంతో వాటికింద నాట్లు వేసే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాభావ పరిస్థితి కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోరు బావుల కింద సాగు చేసిన పొలాలు కూడా ఎండిపోయే అవకాశం ఉన్నది. ఎదిగిన నారు ఎండ తీవ్రతకు మడుల్లో ఉన్న నీరు వేడెక్కి ఎర్రబడిపోతున్నది. నాటేసిన పొలాల్లో నీరు వేడెక్కుతున్న కారణంగా మొక్కలు గొట్టంగా మారుతున్నాయి. దీంతో దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉన్నది. మరో నాలుగైదు రోజులపాటు వర్షాలు కురవకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది.

**ముదురుతున్న పచ్చిరొట్ట**

పొలాలకు ఎరువుగా ఉపయోగపడుతుందని పచ్చిరొట్ట, జీలుగ విత్తనాలను రైతులు వేసుకున్నారు. ఈ విత్తనాలు మొలకెత్తి ఉన్నాయి. వీటి నుంచి 45 రోజుల్లోగానే పొలాల్లో నీటితో కలిపి దున్నాల్సి ఉంటుంది. నీరు లేని కారణంగా జీలుగ పెరిగిపోతున్నది. ఆ తర్వాత నీరు వచ్చినా ఈ మొక్కలను పొలంలో దున్నే అవకాశం లేకుండా పోవచ్చని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ప్రాజెక్టుల్లోకి చేరని నీరు** జిల్లాలోని సాగు భూమిలో 90 శాతం భూమి ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోనే ఉంటుంది. ఎస్సారెస్పీ ద్వారా నీటి విడుదల జరిగితేనే ఇక్కడ నాట్లు పడే పరిస్థితి ఉంటుంది. ఎస్సారెస్పీ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా ఇప్పుడు కేవలం 20.9 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నది. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో కూడా పెద్దగా లేదు. 2,172 క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చి చేరుతున్నది. ఈ ప్రవాహంతో ఐదు రోజులకు ఒక టీఎంసీ నీరు ప్రాజెక్టులో చేరుతుంది. ప్రాజెక్టులో కనీసం 40 నుంచి 50 టీఎంసీల నీరు వచ్చి చేరితేనే ఆయకట్టుకు విడుదల చేసే అవకాశం ఉంటుంది. మిడ్ మానేరులో కూడా 27.55 టీఎంసీలకుగాను కేవలం 6.85 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండడంతో దీని నుంచి ఎల్ఎండీకి నీరు వదిలే అవకాశం లేదు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో 20.17 టీఎంసీలకు 8.96 టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. ఈ ప్రాజెక్టు నిండితే వరద కాలువ ద్వారా మిడ్ మానేరుకు, ఎల్ఎండీకి నీరు విడిచే అవకాశం ఉంటుంది. జూలై చివరి వరకు అయినా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి నీరు వస్తే ఆలస్యంగానైనా నాట్లు వేసే పరిస్థితి ఉంటుంది. నెలరోజులు దాటితే జిల్లాలో కరువు పరిస్థితి నెలకొంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కాళేశ్వరం నీటిని ఎత్తిపోయాలి...**

**– తిరుపతి, రైతు, పెద్దకుర్మపల్లి**

వానలు కురవడం లేదు. వాతావరణ అధికారులు చెప్పిన మాటలు తప్పయ్యాయి. ఈసారి వర్షాలు బాగా కురుస్తాయని చెప్పడంతో ముందస్తుగా నార్లు పోసుకున్నాం. నార్లు ముదిరిపోతున్నాయి. కాళేశ్వరం నీటిని ఎత్తిపోసి పొలాలకు నీరందించాలి. ఆ నీటితో సాగు చేసుకునే అవకాశం కలుగుతుంది.

**పంటల బీమా చేయాలి...**

**– రావుల రాంరెడ్డి, రైతు, లింగాపూర్**

ముందుగా కురిసిన వర్షాలను నమ్ముకుని నార్లు పోశాం. 45 రోజులు గడిచినా ఇప్పటి వరకు అనుకున్నంత వానలు పడలేదు. ఇప్పుడు వర్షం పడినా ముదిరిన నారు నాటు వేస్తే దిగుబడి తక్కువ వచ్చే అవకాశం ఉన్నది. ఆలస్యంగా నాట్లు వేస్తే చలి తీవ్రతతో పొట్ట దశలో పొట్ట త్వరగా బయటకు రాదు. దిగుబడి తగ్గుతుంది. ఈ వానాకాలం సీజన్‌లో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలి.

# ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సోమవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం, ఇన్రా? విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు. ఇటీవల కాలంలో తులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు. ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులు సైతం వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది. అలాగే డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భాలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూరిటీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు. డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు.. ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

నీట్ యూజీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అదుతే ర్యాంకులు సాధించిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. రాజమండ్రికి చెందిన డి.కార్తీక్ రామ్ నీట్ యూజీ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో జాతీయ స్థాయిలో 19వ ర్యాంక్, ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ 113వ ర్యాంక్, రాజమండ్రికి చెందిన కంచుమర్తి ప్రణీత్ 311వ ర్యాంక్ సాధించారు.

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో ఈ విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్, వారి ప్రతిభకు ముగ్ధులైనట్లు తెలిపారు. "తమ కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు" అని సోషల్ మీడియా వేదికగా ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాధనను కొనియాడిన మంత్రి, రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు వారు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# రామాయపట్నం అనుబంధంగా జేఎస్‌డబ్ల్యూ ఉక్కు

**స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు**

**లింగసముద్రంలో ఐరన్ ఓర్ కేటాయింపునకు ఎన్‌వోసీ**

నెల్లూరు జిల్లాలోని రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా మరో భారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ప్రఖ్యాత జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఇక్కడ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయనుంది. దీని కోసం రామాయపట్నం పరిసరాల్లో భూ కేటాయింపులు చేయాలని గత ప్రభుత్వంలోనే దరఖాస్తు చేసుకోగా..ప్రస్తుతం ఆ దిశగా చకచకా అడుగులు పడుతున్నాయి. ఉక్కు రంగంలో జేఎస్‌డబ్ల్యూకు మంచి పేరు ఉండడంతో ఈ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన తోడ్పాటు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తంచేసి..అవసరమైన అనుమతుల మంజూరుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. పోర్టు సమీపంలో భూ కేటాయింపునకు అంగీకరించడంతోపాటు లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లో ఇనుప ఖనిజ నిక్షేపాలున్న కొండలు, ఇతర ప్రభుత్వ భూములు కూడా ఆ సంస్థకు కేటాయించాలని నిర?యించింది. ఈ మేరకు లింగసముద్రం మండలంలో ఐరన్ ఓర్ నిక్షేపాలున్న పలు గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూములు, కొండలను 726 ఎకరాల విస్తీర?ం మేర జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు మైనింగ్ కోసం అప్పగించేందుకు ఎన్‌వోసీ ఇస్తూ లింగసముద్రం తహసీల్దారు సీతామహాలక్ష్మి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. ఈ ఎన్‌వోసీ సమర్పించి ఐదు నెలలు గడవగా తాజాగా విషయం వెలుగులోకి వచ్చింది. ప్రకాశం,నెల్లూరు జిల్లాల సరిహద్దు మండలాల్లో 9.14 చదరపు కిలోమీటర్లు విస్తీర?ంలో ఐరన్ ఓర్ నిక్షేపాలున్నట్లు జియోగ్రాఫికల్ సర్వే అధికారులు గతంలోనే నిర్ధారించారు.

ఈ క్రమంలో లింగసముద్రం మండలంలోని నాలుగు గ్రామాల్లో భూకేటాయింపులకు ఎన్‌వోసీ జారీచేశారు. మండల కేంద్రమైన లింగసముద్రంలో 19.78 ఎకరాలు, తిమ్మారెడ్డిపాలెంలో 150.76 ఎకరాలు, ఆర్ఆర్ పాలెంలో 21 ఎకరాలు, జంగంరెడ్డికండ్రికలో వివిధ సర్వే నంబర్లలో ఉన్న 423.33 ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు, రైతులకు సంబంధించిన 111 ఎకరాల పట్టాభూములను, ఎర్రారెడ్డిపాలెంలో 3.46 ఎకరాలను జేఎసడబ్ల్యూ ఐరన్‌ఓర్ మైనింగ్‌కు అప్పగించేందుకు ఎన్‌వోసీ జారీచేశారు.

# రెవెన్యూ సెక్షన్లో అడ్డగోలుగా దోచుకుంటున్న అటెండర్లు.



కూటమి ప్రభుత్వం రైతులకే పెద్ద పీత వేస్తున్న మన మాటలు కాగితాలకి పరిమితం అవుతున్నాయని రెవెన్యూ కార్యాలయంలో రైతులకు ఏదైనా పని పడి వెళ్ళితే ప్రతి పనికి ఒక రేట్ అంటూ రెవెన్యూ సెక్షన్ అధికారుల రూటే సపరేట్ అంటూ మామూళ్లతో రైతుల నడ్డి విరుస్తున్నారని, రైతుల నుండి విమర్శలు వస్తున్నాయి. రెవిన్యూ సెక్షన్ కార్యాలయంలో అటెండర్లే ఈ విధముగా అడ్డగోలుగా రైతుల నుండి దోచుకుంటుంటే అధికారులు ఏ మేరకు రైతులకు ఇబ్బంది పెడుతున్నారో ఇలాగే తెలిసిపోతుందని రైతులు విమర్శించుకుంటున్నారు. ఏదేమైనా జిల్లా అధికారులు స్పందించి రైతు వద్ద సీసీ కోసం పైసలు తీసుకున్న అటెండర్ పై చర్యలు తీసుకుంటూ, రెవిన్యూ సెక్షన్ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలపై అధికారులు స్పందించి రైతులకు ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి..

అని పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అశోక్ గజపతిరాజు రాజకీయ జీవితంలో విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన గవర్నర్‌గా నియామకం కూటమి ప్రభుత్వంలో, తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందాన్ని నింపింది.

## మంగళగిరి అభివృద్ధికి మంత్రి లోకేష్ స్పెషల్ ఫోకస్

చెత్తను తరలించేందుకు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న రూ.1.91 కోట్ల విలువైన రెండు కాంపాక్టర్ వాహనాలు ఏపీలోనే మొదటిసారిగా మంగళగిరి నగరపాలక సంస్థకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు మంత్రి నారా లోకేష్. ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ.1.48 కోట్ల విలువైన పాత్ హోల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ.1.2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. మంగళగిరిలో రోడ్లపై గుంతలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వందరోజుల ఛాలెంజ్‌ను అధికారులు స్వీకరించాలని మార్గనిర్దేశం చేశారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఛాలెంజ్‌ను తాము స్వీకరిస్తున్నామని, స్వఛతేలో మంగళగిరిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అధికారులు మంత్రి లోకేష్‌కి మాటిచ్చారు.

# పొగాకు కొనుగోలుకు అదనపు కేంద్రాలు

నల్ల బర్లీ పొగాకు కొనుగోలుకు అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. సోమవారం గుంటూరు సమీపంలోని లాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో బర్లీ పొగాకు కొనుగోలుపై అధికారులు, రైతు ప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ వర్చువల్‌గా పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ 'గతేడాది 36వేల హెక్టార్లలో సాగైన బర్లీ పొగాకు 80మిలియన్ కిలోలు ఉత్పత్తి అవ్వగా, 36మిలియన్ కిలోల పొగాకును 22 కంపెనీలు, మార్క్‌ఫెడ్ కొనుగోలు చేశాయి. కొనుగోలును మరింత వేగవంతం చేసేందుకు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కలెక్టర్లకు వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ నెల 21 నుంచి యాప్‌లో నమోదైన సన్నచిన్నకారు రైతుల నుంచి 1-20 క్వింటాళ్ల ఉత్పత్తిని నాణ్యత ప్రమాణాలతో వెంటనే కొనుగోలు చేస్తాం. 20 క్వింటాళ్లపైన ఉన్న రైతులకు కొనుగోలు తేదీల షెడ్యూల్ తెలియజేస్తాం. యాప్‌లో నమోదు కాని రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేయడానికి అధికారులు చర్యలు చేపడతారు. గ్రామాల్లో గోడౌన్లు నిండిపోయాయని రైతులు ఆందోళన చెందొద్దు. ప్రభుత్వమే పూర్తి రవాణా ఖర్చును భరించి, కొత్త గోడౌన్లకు పొగాకు చేరుస్తుంది. వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ల గిడ్డంగుల్లో నిల్వ చేసేలా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ప్రైవేట్ గోడౌన్లు అద్దెకు తీసుకుంటాం. ' అని మంత్రి అన్నారు. ఎమ్మెల్యేలు పుల్లారావు, సాంబశివరావు, రామాంజనేయులు, పొగాకు బోర్డు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఆగస్టు నుంచి తిరుమల తరహాలో అన్నదానం

ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో తిరుమల తరహాలో అన్నప్రసాద వితరణకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. ఆగస్టు నుంచి అన్నదానం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సోమవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనాభవనంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్, అన్నప్రసాద విభాగాలు సమన్వయంతో అన్నప్రసాద వితరణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఒంటిమిట్టలో ఏప్రిల్11న జరిగిన కోదండరామస్వామి కల్యాణోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సూచన మేరకు ఈ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఈవో తెలిపారు.



# రేషన్‌కార్డు.. పేదల ఆత్మగౌరవ ప్రతీక

తెలంగాణలో ప్రభుత్వం అందించే రేషన్‌కార్డు కేవలం సరుకులు అందించే పత్రం మాత్రమే కాదని, పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆకలి తీర్చే ఆయుధమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కానీ, గత పదేళ్ల పాలనలో బీఆర్ఎసకు ఏనాడూ పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలని, సన్నబియ్యం అందించాలన్న ఆలోచన కూడా రాలేదని ఆరోపించారు. తాము మాత్రం రాష్ట్రంలో 26 లక్షల మందికి రేషన్‌కార్డులు ఇచ్చామని, 5.61 లక్షల కొత్త కార్డులు ఇస్తున్నామని తెలిపారు. 3.10 కోట్ల మందికి రేషన్‌ద్వారా సన్నబియ్యం అందించి వారి కడుపు నింపుతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో బెల్టుషాపులు తెరిస్తే.. తాము రేషన్ షాపులు తెరుస్తున్నామని చెప్పారు. పేదలు సన్నబియ్యం అన్నం తింటుంటే.. బీఆర్ఎస్ నాయకులు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం రేవంత్ మాట్లాడారు. దండగ అన్న వ్యవసాయాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పండగ చేశామన్నారు. ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడమే కాకుండా రూ.500 బోనస్ ఇచ్చామని, 25,55,965 మంది రైతులకు రూ.25 వేల కోట్లు వెచ్చించి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే 1.50 కోట్ల ఎకరాలకు, 70 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్ల రైతుభరోసా అందించి మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ కొన్నామని, దేశంలోనే అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి రికార్డు సృష్టించామని అన్నారు.


**బస్సులకు యజమానులుగా ఆడబిడ్డలు..** రాష్ట్రంలో 65 లక్షల మంది ఆడబిడ్డలకు రెండు చీరలు అందించామని సీఎం రేవంత్ తెలిపారు. రూ.21 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ ఇచ్చి వారి ఉపాధికి తోడ్పాటునందించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామని, ఈ పథకం కింద రూ.6500 కోట్లు ఖర్చవుతున్నా.. అది ఆడబిడ్డలపై పెట్టిన పెట్టుబడిగా చూస్తున్నామే తప్ప దానిని ఉచిత పథకంగా చూడడం లేదని చెప్పారు. 600 బస్సులకు ఆడబిడ్డలను యజమానులను చేశామని, వాటిని 1000 బస్సులకు పెంచుతున్నామని అన్నారు. బస్సులను ఆర్టీసీకి అద్దెకివ్వడం ద్వారా ఆడబిడ్డలకు ఆదాయం వస్తోందన్నారు. ఆడబిడ్డలే 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు తయారు చేసేలా వారికి ప్లాంట్లను అప్పజెప్పామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగ అవకాశం కూడా ఇవ్వలేదని రేవంత్ ఆరోపించారు. తాము వచ్చాక ఇప్పటికే 59 వేల ఉద్యోగాలిచ్చామని, తమ ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయ్యేనాటికి లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని ప్రకటించారు.



# ఏయూలో అగ్రిమెంట్‌పై రచ్చ

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు అధ్యాపకుల అగ్రిమెంట్ వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. వివిధ విభాగాల్లో 99 మంది కాంట్రాక్టు అధ్యాపకులు గడిచిన కొన్నేళ్లుగా పనిచేస్తున్నారు. అయితే, ఉన్నత స్థాయి ఆదేశాలతో వర్సిటీ అధికారులు అగ్రిమెంట్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారు. కాంట్రాక్టు అధ్యాపకులతో అగ్రిమెంట్ చేయించుకోవాలంటూ వైస్ చాన్సలర్ నుంచి కాలేజీ ప్రిన్సిపాల్స్‌కు ఆదేశాలు అందాయి. ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్స్ అగ్రిమెంట్ పత్రాలపై సంతకాలు చేయించుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే అందులోని నిబంధనలను వ్యతిరేకిస్తూ సంతకాలు పెట్టేందుకు కాంట్రాక్టు అధ్యాపకులు ముందుకురావడం లేదు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సంతకాలు చేయబోమని కాంట్రాక్టు అధ్యాపకులు చెబుతుంటే, అగ్రిమెంట్‌పై సంతకాలు చేయించే బాధ్యత ప్రిన్సిపాల్స్‌దేనని వైస్ చాన్సలర్ స్పష్టం చేయడంతో ఈ వ్యవహారం ఇప్పుడు జఠిలంగా మారింది.

**ఇదీ సమస్య?** వర్సిటీలో పది, పదిహేనేళ్లుగా వివిధ విభాగాల్లో కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారు. అయితే, వారితో ఒప్పందాలు చేసుకోవాలంటూ ఉన్నత స్థాయి నుంచి వర్సిటీ అధికారులకు ఆదేశాలు అందినట్టు చెబుతున్నారు. ఆ మేరకు పత్రాలను అధికారులు సిద్ధం చేశారు. అయితే, అందులో ఉన్న నిబంధనలు తమకు అన్యాయం చేసేలా ఉన్నాయంటూ కాంట్రాక్టు అధ్యాపకులు చెబుతున్నారు. 'వర్క్ లేకపోతే తొలగింపు', 'ఎట్టి పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించకూడదు', 'రాజకీయ నాయకులను కలవకూడదు', 'ఎప్పుడైనా తొలగించే అధికారం'...వంటి అంశాలు ఉన్నాయి. అవన్నీ తమ హక్కులను హరించేలా ఉన్నాయంటూ కాంట్రాక్టు అధ్యాపకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టు అధ్యాపకులంతా సోమవారం ఆయా ప్రిన్సిపాల్స్‌ను కలిసి తాము సంతకాలు చేయబోమని స్పష్టంచేశారు. దీనిపై ఉన్నతాధికారులు తీసుకునే నిర?యాన్ని బట్టి న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధపడుతున్నట్టు తెలిసింది.



# అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి





## లాగిన్ లో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా చూడాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 21 రోజుల నుండి 2 అర్జీలు, కల్లూరు తహసిల్దార్ లాగిన్ లో 3 అర్జీలు, సర్వ శిక్ష అభియాన్, పిఓ వద్ద 19 రోజుల నుండి 1 అర్జీ, దేవాదాయ శాఖ, డిప్యూటీ కమిషనర్ వద్ద 7 రోజుల నుండి 1 అర్జీ, ఉద్యానవన శాఖ వద్ద 7 రోజుల నుండి 1 అర్జీ, పంచాయతీ రాజ్ ఎస్ఈ వద్ద 7 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు..లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, పెండింగ్ లో ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి

ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 5, సర్వే ఏడి వద్ద 2, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీబి వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి...ఎంపీ బస్తిపాటి నాగరాజు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** టీబి వ్యాది పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో నిర్వహించిన జాతీయ టీబి నిర్మూలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు... కార్యక్రమంలో భాగంగా టీబి వ్యాధి గ్రస్థులకు ఎంపీ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు..అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని చర్యలు తీసుకుంటున్నాయన్నారు... వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అది పక్క వారిని కూడా కబళిస్తుందన్నారు...సరైన జాగ్రత్తలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా మందు వాడితే వ్యాధిని నిర్మూలించవచ్చని ఎంపీ తెలిపారు... ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, జిల్లా క్షయ అధికారి డాక్టర్.మల్లికార్జున , ఎం.పీ.హెచ్.సీ.ఓ మక్బుల్ సాహెబ్ మరియు గ్రామం టిడిపి నాయకులు కృష? యాదవ్ , రఫీక్ తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులు మోసపోకండి...
# పోటి పరీక్షల ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి.





## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 102 ఫిర్యాదులు.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామని చెప్పే వ్యక్తులను ఎవ్వరిని నమ్మవద్దు... మోసపోవద్దు .. జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) వెల్దుర్తి కి చెందిన ప్రశాంత్ బాబు ప్రభుత్వ పథకమైన విద్యాంజలి 2.0 పథకం క్రింద కర్నూలు, నంద్యాల జిల్లాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ఫ్యాకల్టీ , అటెండర్, వంటమనిషి, వాచ్ మెన్, స్వీపర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుండి రూ. 1 లక్ష కు పై గా 20 మంది నుండి డబ్బులు తీసుకొని %ఖాూూా% ఫౌండేషన్ పేరుతో అపాయింట్ మెంట్ లెటర్స్ ఇచ్చి సంవత్సరం వరకు పని చేయించుకుని జీతం డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన నాగమణి, నారాయణ, అక్బర్, రాజేష్, సుజాత , వెంటేష్, మద్దిలేటి లు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు.

2) కర్నూలు , వెంకటరమణ కాలనీకి చెందిన రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశాడని కర్నూలు ఇందిరాగాంధీనగర్ చెందిన మహేష్ బాబు ఫిర్యాదు చేశారు. 3) మా అక్క అర్చన రాణి హైదరాబాద్ లో ఉంటుంది. లక్ష్మీ పురం రోడ్డులోని మా ప్లాట్ ను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నదని , దొంగ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బెదిరింపులకు పాల్పడుతున్నదని కర్నూలు, శ్రీరామ కాలనీకి చెందిన అనితరాణి ఫిర్యాదు చేశారు.

4) నా ఇద్దరు కుమారులు వెటర్నీరీ డాక్టర్ గా, ఎఈ లు గా పని చేస్తూ నాకు %ఐదీ% (క్షయ) వ్యాధి రావడంతో ఇంటి నుండి తరిమివేశారని న్యాయం చేయాలని కోడుమూరు మండలం, మెరుగు దొడ్డి గ్రామానికి చెందిన హనుమంతు ఫిర్యాదు చేశారు. 5) గాలి మరల కంపెనీలో పని చేస్తున్న సంజీవ రెడ్డి , శ్రీనివాస రెడ్డి, దుర్గప్రసాద్ లు కొన్న భూమిని వదిలి పెట్టి నా భూమిలో త్రవ్వకాలు మొదలు పెట్టారని అడిగితే నన్ను కొట్టడానికి వస్తున్నారని న్యాయం చేయాలని ఆస్పరి మండలం, జోహారాపురం గ్రామానికి చెందిన పరమేష్ ఫిర్యాదు చేశారు. 6) బాలాజీ నగర్ లోని గ్రామీణ బ్యాంకు దగ్గర నా ఇంటి గేటు లోపల ఉన్న నా బైక్ ఆర్15 %ఎ%4 ( రూ.2 లక్షల 80 వేల విలువ) ను తెలియని వ్యక్తులు దొంగలించారని నా బైక్ ను వెతికించి ఇవ్వాలని కర్నూలు, బాలాజీ నగర్ చెందిన అన్వర్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధరేగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.

# స్కూల్ లీడర్ షిప్ పై శిక్షణ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 14 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలోని ప్రభాత విద్యాసంస్థలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నాలుగు రోజులపాటు స్కూల్ లీడర్షిప్ పై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కలెక్టర్ సమగ్ర శిక్ష ఏపీసి రేవంత్ కుమార్ ప్రభాత్ విద్యాసంస్థల అధినేత మరోసారిది జిల్లా అకాడమీకు మానిటరింగ్ ఆఫీసర్ మాధవి లత బండి ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారులు యశోద మోహన్ రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తో పాటు వివిధ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీసి ప్రేమంత కుమార్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు లీడర్షిప్ లక్షణాలు ఎంతో అవసరం అని తన తోటి ఉపాధ్యాయులతో సమాన్మెంట్ చేసుకోవడం పాఠశాలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించుకోవలసి ఉంటుందని పాజిటివ్ థింకింగ్ తో ముందుకు వెళ్లాలని, శిక్షణలో పాల్గొంటున్న ప్రధానోపాధ్యాయులు అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి యశోద మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ సక్సెస్ స్టోరీలను పంచుకుంటూ సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఇది మంచి వేదికగా భావించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ఇదివరకు దూర ప్రాంతాల్లో జరిగేదని ప్రస్తుతం ఏపీసీ నిర?యం వల్ల బండి ఆత్మకూరు మండలంలోని పార్లపల్లెలో జరుగుతూ ఉందని ప్రభాత్ విద్యాసంస్థల అధినేతలైన భరత్ సారథి సత్యనారాయణ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభాస్ విద్యాసంస్థల అధినేత భరత్ సారథి మాట్లాడుతూ తల్లిదండ్రులను గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి ధర్మం అని ఉపాధ్యాయులు సమాజంలో మంచి పాత్ర పోషిస్తారని అటువంటి వారి శిక్షణ కార్యక్రమం జరగడానికి తమ సహకారం అందిస్తామని తెలియజేశారు.

# దౌర్జన్యంగా పొలం వేసుకుంటున్నారు

## బాధిత రైతు ఆరోపణ

## కలెక్టర్ కు ఫిర్యాదు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 14 :** పొలం పై తనకు హక్కులు ఉన్నప్పటికీ దౌర్జన్యంగా 30 సంవత్సరాల నుండి పొలం అన్యాయంగా సాగు చేసుకుంటున్నారని బాధిత రైతు సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్లకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. బాధిత రైతు కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన కంచర్ల గోవిందు అనే రైతు పెద్దదేవలాపురం గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 411 /%ఖ%1 లో 3 ఎకరముల 93 సెట్ల పొలాన్ని పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన మలిరెడ్డి నారాయణరెడ్డి వద్ద కొనడం జరిగిందని బాధితుడు పేర్కొన్నాడు. ఈ పొలములో 40 సెంట్ల పొలము తక్కువగా ఉన్నదని సంబంధిత తాసిల్దార్ కు నాలుగు నెలల క్రితం జరిగిన గ్రామసభలలో ఫిర్యాదు చేయగా సర్వేయర్ కొలత వేస్తే ఆ 40 సెంట్ల పొలము మాకే వస్తుందని తేల్చారని రైతు గోవింద్ పేర్కొన్నాడు. మాకు పొలం అమ్మిన నారాయణరెడ్డి అతని కుమారుడు టీచర్ రమేష్ రెడ్డి అతని అన్న సురేష్ నారాయణరెడ్డి భార్య వెంకట లక్ష్మమ్మలు 30 సంవత్సరాలుగా పొలాన్ని అన్యాయంగా సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. పొలముతోపాటు 40 సెంట్ల స్థలం కూడా ఆక్రమించుకున్నారని తిరిగి సర్వేయరు తో పొలం కొలత వేయించుకుందామంటే సర్వేయర్ని కూడా బెదిరిస్తున్నారని విషయంలో తమకు న్యాయం చేయాలని గోవిందు కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో 21వ వార్డు అధ్యక్షులు మాచాని శివశంకర్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 14** ఎమ్మిగనూరు పట్టణంలోని 21 వార్డు 104 బూత్ నందు ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 21వ వార్డు %ఎదీూ% కాలనీ నందు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించడం జరిగినది. అలాగే ప్రతి ఇంటి సమస్య ఏదైనా ఉంటే అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 21వ వార్డు అధ్యక్షులు మాచాని శివ శంకర్, ఉసేన్ పీరా సార్, బూతు ఇన్ ఛార్జ్ లు మన్సూర్ బాషా, వార్డు కమిటీ సభ్యులు జగదీష్, రాఘవేంద్ర, హనుమంతమ్మ, రేష్మ, సత్యమ్మ, ఉమ దేవి, కట్టాల రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ మహిళా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఎమ్మిగనూరు బీసీ సెల్ అధ్యక్షులు టి. మురళి నాయుడు




**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జూలై 14** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు టి. మురళి నాయుడు బిసి నేతలతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి కృషా? జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, బీసీ మహిళా నాయకురాలు గౌరవనీయులైన ఉప్పాల హారిక మరియు ఆమె భర్త రాము శనివారం గుడివాడలో పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనే నిమిత్తం ప్రయాణిస్తున్న సమయంలో టీడీపీ శ్రేణులు తీరదయ్యే స్థాయిలో దాడికి పాల్పడిన ఘటనను కర్నూలు జిల్లా తీవ్రంగా ఖండించారు. జిల్లా ప్రజా ప్రతినిధిగా, ప్రభుత్వ హోదా కలిగిన జెడ్పీ ఛైర్‌పర్సన్‌గానే కాకుండా, బీసీ మహిళా సామాజిక ప్రతినిధిగా గౌ. హారిక ఉన్నారు. అలాంటి ఒక ప్రజా ప్రతినిధిపై ఇలా రాజకీయ పక్షపాతంతో దాడి చేయడం అత్యంత హేయమైన చర్యగా అభివరి?ంచాల్సి వస్తుంది. మహిళల భద్రతపై ప్రభుత్వానికి అంతకంతకూ విఫలమవుతున్న నిర్వాహక చర్యలకు ఇది నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఒక మహిళ నాయకురాలి కారుపై దాడి జరిగిన సమయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని టి. మురళి నాయుడు తీవ్రంగా విమర్శించారు. రక్షణ కల్పించాల్సిన వాహక యంత్రాంగం చేతులెత్తేయడం ఎంతటి అపవాదం అనే దానికీ ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుంది. మహిళలపై, బీసీ సామాజిక వర్గాలపై టీడీపీ చూపిస్తున్న అహంకార ధోరణి ప్రజాస్వామ్య విలువలకు తలెత్తు మచ్చగా అభివరి?ంచారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు, మహిళలకు, హరిజన గిరిజన వర్గాలకు గొప్ప గుర్తింపు, గౌరవప్రదమైన పదవులు దక్కాయని టి. మురళి నాయుడు గుర్తుచేశారు. అయితే ఇప్పటి టీడీపీ హయాంలో మహిళలపై దాడులు పెరిగిపోతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. చంద్రబాబు నాయుడి నాయకత్వంలో ఇటువంటి హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్న తీరుపై రాష్ట్ర ప్రజలు త్వరలోనే సరైన తీర్పు ఇస్తారని హితవు పలికారు.

# పశువైద్యశాలను సందర్శించిన సహాయ సంచాలకులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 14** వెలుగోడు పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు డి వెంకటేశ్వర్లు సోమవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలోని పశు వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరేగా పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం తెల్లజాతి పశువులకు లంపి వ్యాధికి సంబంధించి వ్యాధి నిరోధక టీకాలను స్వయంగా వేశారు. లంపి వ్యాధి గురించి రైతులకు తగు సూచనలు చేశారు. చంటి వ్యాధి ఎక్కువగా తెల్ల పశువులలో వస్తుందని, ఈ వ్యాధి వచ్చిన పశువులలో జ్వరం ఎక్కువగా ఉంటుందని, చర్మం మీద దద్దుర్లు ముక్కు నుండి స్రావాలు కారడం, మరియు జబ్బ వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయని ఈ వ్యాధి దూడలలో వచ్చిన ఎడల మరణాల శాతం ఎక్కువగా ఉంటుందని, వ్యాధి సేకరణ పశువులను దూరంగా ఉంచి క్రమం తప్పకుండా చికిత్స చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అనూష, ఎల్ ఎస్ ఓ మహబూబ్బాషా పాల్గొన్నారు

# స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతాం.









## సిపిఎం నాయకుల హెచ్చరించారు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం (డబల్ ఇంజనీర్ సర్కార్ ) ప్రజల ఇండ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు కర్నూల్ నగరంలోని స్థానిక విద్యుత్ సౌదా మందు వందలాదిమంది ప్రజలతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బైఠాయింపు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికల కంటే ముందు బాదుడే బాదుడు అని బ్యానర్ పట్టుకుని స్మార్ట్ మీటర్లు వస్తే తగలబెట్టండి పగలగొట్టండి మీ వెంట మేమున్నామని చెబుతూ మేము అధికారంలోకొస్తే ఒక్క పైసా కరెంటు చార్జీలు పెంచము స్మార్ట్ మీటర్లు తీసుకుని రాము అని ప్రజలకు హామీ ఇచ్చిన విషయం ప్రజలందరికీ తెలుసు అని ఆయన తెలిపారు.వీళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ కంటే మేమేఘనులమని చెప్పి ఈ సంవత్సరకాలంలో దాదాపు 20 వేల కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల పేరుతో, సర్చ్ చార్జీలు పేరుతో భారం వేయడమే కాకుండా కొత్తగా స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకురావడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన విమర్శించారు. ప్రజలు కూడా స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చాడు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2022 లో విద్యుత్ సంస్కరణలు తీసుకుని వచ్చిన తర్వాత బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహసించని కార్యక్రమాన్ని నాడు జగన్ ప్రభుత్వం చేపట్టడం వల్ల ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపించారని ఆయన విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణలు తీసుకు వచ్చిన తర్వాత సంస్కరణలకు వ్యతిరేకంగా నాడు విద్యుత్ ఉద్యమం చేపట్టి ముగ్గురు కార్యకర్తలు బలిదానం చేసిన తర్వాత చంద్రబాబు నాయుడుకి ప్రజలు అధికారానికి చాలా దూరంగా పెట్టిన విషయాన్ని చంద్రబాబు నాయుడు గమనించాలని ఆయన ఘాటుగా విమర్శించారు. నాడు బుద్ధి చెప్పిన తర్వాత కూడా చంద్రబాబు నాయుడుకి జ్ఞానోదయం కలగలేదనేది చాలా స్పష్టంగా అర్థమవుతుందని కార్పొరేట్ కంపెనీ ఆదానికి ఊడిగం చేయడం కోసం మాత్రమే స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకుని వచ్చాడని ఆయన విమర్శించాడు. ఓట్లు వేసింది ప్రజల ఆదానీన చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన విమర్శించారు. అలాంటప్పుడు ఎన్నికల ముందు ప్రజలకు ఎందుకు మోసపు మాటలు చెప్పారు. ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు. స్మార్ట్ మీటర్లు అంటేనే ప్రీపెయిడ్ విధానాన్ని తీసుకురావడం అనేది చాలా స్పష్టమని ఆయన తెలిపారు. ఇప్పటికే కమర్షియల్ కాంప్లెక్స్ లు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు పెట్టిన చోట ఇప్పుడున్న బిల్లు కంటే రెట్టింపు వస్తున్నాయని దానివల్ల ప్రజలు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లకు తయారయ్యే ఖర్చు అంతా ప్రజలే భరించేలా సింగల్ ఫేస్ కైతే 8927 రూపాయలు, త్రీ ఫేస్కు అయితే 17,286 రూపాయలు ప్రజలే 93 నెలల్లో తన బిల్లుల ద్వారా చెల్లించాలని ఈ రకంగా ప్రజలకు తెలియకుండా ప్రజల నెత్తిమీద పదివేల నుంచి 17 దాకా భారాలు వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ భారాలు వేయడం కోసమేనా ప్రజలు చంద్రబాబు నాయుడు కి ఓటు వేసి గెలిపించింది? రాత్రి ఒక రేటు పగలు ఒకరేటు మధ్యాహ్నం ఒకరేటు నిర?యించడం కోసమేనా పవన్ కళ్యాణ్ కి ఓటు వేసి గెలిపించింది. గంటకొక రేటు నిర?యించడం కోసం మేన లోకేష్ కి ఓటేసి గెలిపించింది దీనికి కూటమి నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రీ పెయిడ్ విధానమంటేనే సెలోఫోన్ కు ఏ రకంగా రీఛార్జ్ చేసుకుంటామో రాబోయే కాలంలో ప్రజలు విద్యుత్ సంస్థతో సంబంధం లేకుండా తమ సెల్లుకు రీఛార్జ్ చేసుకునే విధానం వల్ల ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందనీ, రాష్ట్రంలో వందలాదిమంది ఉన్న మీటర్ రీడర్ల ఉపాధి పోతుందని కొత్త ఉపాధి ఇవ్వకపోయినా ఉన్న ఉపాధిని ఊడగొట్టడం కోసమేనా టిడిపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించింది. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు మేల్కొని స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ప్రజలను అపీలు చేస్తుంది. మీ ఇంటి దగ్గరికి మీటర్ మార్చడం కోసం వస్తే తిరస్కరించండి మీరు ఏ పేరు చెప్పినా కొత్త మీటర్లు పెట్టుకోవద్దు . రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఇతర మహపక్ష పార్టీలు ప్రజాసంఘాలతో కలిసి గతంలో చేసిన విద్యుత్ ఉద్యమం లాగా మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడుతుందని ఆ ఉద్యమానికి ప్రజలు బలపరచాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి 2000 సంవత్సరంలో విద్యుత్ పోరాటం ద్వారా బుద్ధి చెప్పినప్పటికీ జ్ఞానోదయం కలగలేదని మరి అలాంటి తప్పే ఇప్పుడు చేస్తున్నాడని ఆమె విమర్శించారు స్మార్ట్ మీటర్లు వద్దు ప్రజలకు భారం అవుతాయి అని చెప్పిన ఆయనే నేడు ఉలుకు పలుకు లేకుండా మౌనంగా ఉంటూ కంపెనీ వాళ్ళను అధికారులను ప్రోమాయించి స్మార్ట్ మీట్లను దొంగతనంగా పెట్టడం సరైన పద్ధతి కాదని దీనివల్ల ప్రజలకు మోయలేని భారం పడుతుందని ఆమె తెలిపారు. పరిపాలన చేతగానప్పుడు రాజీనామా చేసి వెళ్లిపోవడం మంచిదని ప్రజలపై భారం వేసే అధికారం మీకు ఎవరిచ్చారు అని అంత ధైర్యం ఉంటే ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే భారాలు వేస్తామని ఎందుకు చెప్పలేదని ఆమె ఘాటుగా విమర్శించారు. నాడు జగన్ నేడు చంద్రబాబు ఇద్దరూ ఈ రాష్ట్ర ప్రజలను భారం వేసే వాళ్లే తప్ప రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది శూన్యమని ఆమె విమర్శించారు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పనులు లేక చాలీచాలని ఆదాయాలతో బతికే ప్రజలపై స్మార్ట్ మీటర్ బాంబు ప్రజలపై వేయడం ప్రజల జీవితాలతో చలగాటమాడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వస్తే స్మార్ట్ మీటర్లు మేము పెట్టము అని చెప్పిన మాట ప్రకారం స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ప్రసంగిస్తూ సర్దుబాటు చార్జీలు సర్చార్జీల పేరుతో భారం వేయడమే కాకుండా కొత్తగా స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారం వేయడం బూర్జ్వా పార్టీలకు నైజం అని అందుకోసమే ప్రజలు మేలుకోవాలని స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారుల నుండి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో ప్రజలు రోడ్డుమీద బైఠాయించారు. విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియకుండా మీటర్లు పెట్టము వాళ్ళు అనుమతిస్తేనే మీటర్లు పెడతాము అని స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాత ఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అలివేలమ్మ నగేష్ శేఖర్ నగర నాయకులు విజయ్ నరసింహులు సుధాకరప్ప సాయి బాబా షరీఫ్ అబ్దుల్లా రామక ృష? తదితరులు

**స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతాం.**

**సిపిఎం నాయకుల హెచ్చరిక** రాష్ట్రంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం (డబల్ ఇంజనీర్ సర్కార్ ) ప్రజల ఇండ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు కర్నూల్ నగరంలోని స్థానిక విద్యుత్ సౌదా మందు వందలాదిమంది ప్రజలతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బైఠాయింపు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికల కంటే ముందు బాదుడే బాదుడు అని బ్యానర్ పట్టుకుని స్మార్ట్ మీటర్లు వస్తే తగలబెట్టండి పగలగొట్టండి మీ వెంట మేమున్నామని చెబుతూ మేము అధికారంలోకొస్తే ఒక్క పైసా కరెంటు చార్జీలు పెంచము స్మార్ట్ మీటర్లు తీసుకుని రాము అని ప్రజలకు హామీ ఇచ్చిన విషయం ప్రజలందరికీ తెలుసు అని ఆయన తెలిపారు.వీళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ కంటే మేమేఘనులమని చెప్పి ఈ సంవత్సరకాలంలో దాదాపు 20 వేల కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల పేరుతో, సర్చ్ చార్జీలు పేరుతో భారం వేయడమే కాకుండా కొత్తగా స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకురావడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన విమర్శించారు. ప్రజలు కూడా స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చాడు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2022 లో విద్యుత్ సంస్కరణలు తీసుకుని వచ్చిన తర్వాత బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహసించని కార్యక్రమాన్ని నాడు జగన్ ప్రభుత్వం చేపట్టడం వల్ల ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపించారని ఆయన విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణలు తీసుకు వచ్చిన తర్వాత సంస్కరణలకు వ్యతిరేకంగా నాడు విద్యుత్ ఉద్యమం చేపట్టి ముగ్గురు కార్యకర్తలు బలిదానం చేసిన తర్వాత చంద్రబాబు నాయుడుకి ప్రజలు అధికారానికి చాలా దూరంగా పెట్టిన విషయాన్ని చంద్రబాబు నాయుడు గమనించాలని ఆయన ఘాటుగా విమర్శించారు. నాడు బుద్ధి చెప్పిన తర్వాత కూడా చంద్రబాబు నాయుడుకి జ్ఞానోదయం కలగలేదనేది చాలా స్పష్టంగా అర్థమవుతుందని కార్పొరేట్ కంపెనీ ఆదానికి ఊడిగం చేయడం కోసం మాత్రమే స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకుని వచ్చాడని ఆయన విమర్శించాడు. ఓట్లు వేసింది ప్రజల ఆదానీన చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన విమర్శించారు. అలాంటప్పుడు ఎన్నికల ముందు ప్రజలకు ఎందుకు మోసపు మాటలు చెప్పారు. ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు. స్మార్ట్ మీటర్లు అంటేనే ప్రీపెయిడ్ విధానాన్ని తీసుకురావడం అనేది చాలా స్పష్టమని ఆయన తెలిపారు. ఇప్పటికే కమర్షియల్ కాంప్లెక్స్ లు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు పెట్టిన చోట ఇప్పుడున్న బిల్లు కంటే రెట్టింపు వస్తున్నాయని దానివల్ల ప్రజలు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లకు తయారయ్యే ఖర్చు అంతా ప్రజలే భరించేలా సింగల్ ఫేస్ కైతే 8927 రూపాయలు, త్రీ ఫేస్కు అయితే 17,286 రూపాయలు ప్రజలే 93 నెలల్లో తన బిల్లుల ద్వారా చెల్లించాలని ఈ రకంగా ప్రజలకు తెలియకుండా ప్రజల నెత్తిమీద పదివేల నుంచి 17 దాకా భారాలు వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ భారాలు వేయడం కోసమేనా ప్రజలు చంద్రబాబు నాయుడు కి ఓటు వేసి గెలిపించింది? రాత్రి ఒక రేటు పగలు ఒకరేటు మధ్యాహ్నం ఒకరేటు నిర?యించడం కోసమేనా పవన్ కళ్యాణ్ కి ఓటు వేసి గెలిపించింది. గంటకొక రేటు నిర?యించడం కోసం మేన లోకేష్ కి ఓటేసి గెలిపించింది దీనికి కూటమి నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రీ పెయిడ్ విధానమంటేనే సెలోఫోన్ కు ఏ రకంగా రీఛార్జ్ చేసుకుంటామో రాబోయే కాలంలో ప్రజలు విద్యుత్ సంస్థతో సంబంధం లేకుండా తమ సెల్లుకు రీఛార్జ్ చేసుకునే విధానం వల్ల ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందనీ, రాష్ట్రంలో వందలాదిమంది ఉన్న మీటర్ రీడర్ల ఉపాధి పోతుందని కొత్త ఉపాధి ఇవ్వకపోయినా ఉన్న ఉపాధిని ఊడగొట్టడం కోసమేనా టిడిపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించింది. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు మేల్కొని స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ప్రజలను అపీలు చేస్తుంది. మీ ఇంటి దగ్గరికి మీటర్ మార్చడం కోసం వస్తే తిరస్కరించండి మీరు ఏ పేరు చెప్పినా కొత్త మీటర్లు పెట్టుకోవద్దు . రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఇతర మహపక్ష పార్టీలు ప్రజాసంఘాలతో కలిసి గతంలో చేసిన విద్యుత్ ఉద్యమం లాగా మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడుతుందని ఆ ఉద్యమానికి ప్రజలు బలపరచాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి 2000 సంవత్సరంలో విద్యుత్ పోరాటం ద్వారా బుద్ధి చెప్పినప్పటికీ జ్ఞానోదయం కలగలేదని మరి అలాంటి తప్పే ఇప్పుడు చేస్తున్నాడని ఆమె విమర్శించారు స్మార్ట్ మీటర్లు వద్దు ప్రజలకు భారం అవుతాయి అని చెప్పిన ఆయనే నేడు ఉలుకు పలుకు లేకుండా మౌనంగా ఉంటూ కంపెనీ వాళ్ళను అధికారులను ప్రోమాయించి స్మార్ట్ మీట్లను దొంగతనంగా పెట్టడం సరైన పద్ధతి కాదని దీనివల్ల ప్రజలకు మోయలేని భారం పడుతుందని ఆమె తెలిపారు. పరిపాలన చేతగానప్పుడు రాజీనామా చేసి వెళ్లిపోవడం మంచిదని ప్రజలపై భారం వేసే అధికారం మీకు ఎవరిచ్చారు అని అంత ధైర్యం ఉంటే ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే భారాలు వేస్తామని ఎందుకు చెప్పలేదని ఆమె ఘాటుగా విమర్శించారు. నాడు జగన్ నేడు చంద్రబాబు ఇద్దరూ ఈ రాష్ట్ర ప్రజలను భారం వేసే వాళ్లే తప్ప రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది శూన్యమని ఆమె విమర్శించారు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పనులు లేక చాలీచాలని ఆదాయాలతో బతికే ప్రజలపై స్మార్ట్ మీటర్ బాంబు ప్రజలపై వేయడం ప్రజల జీవితాలతో చలగాటమాడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వస్తే స్మార్ట్ మీటర్లు మేము పెట్టము అని చెప్పిన మాట ప్రకారం స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ప్రసంగిస్తూ సర్దుబాటు చార్జీలు సర్చార్జీల పేరుతో భారం వేయడమే కాకుండా కొత్తగా స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారం వేయడం బూర్జ్వా పార్టీలకు నైజం అని అందుకోసమే ప్రజలు మేలుకోవాలని స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారుల నుండి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో ప్రజలు రోడ్డుమీద బైఠాయించారు. విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియకుండా మీటర్లు పెట్టము వాళ్ళు అనుమతిస్తేనే మీటర్లు పెడతాము అని స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాత ఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అలివేలమ్మ నగేష్ గురు శేఖర్ నగర నాయకులు విజయ్ నరసింహులు సుధాకరప్ప సాయి బాబా షరీఫ్ అబ్దుల్లా రామక ృష? తదితరులు పాల్గొన్నారు

# ఏ పి పి గా నియమితులైన ఎస్ ఎన్ రాజేష్ రెడ్డి ని ఘనంగా సన్మాణించిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణములోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా కార్యాలయములో ఏ పి పి గా నియమితులైన సీనియర్ న్యాయవాది ఎస్ ఎన్ రాజేష్ రెడ్డి ని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ ఆధ్వర్యములో ఘనంగా సన్మాణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు మరియు క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్య , ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న కుమారీ, ఐక్య వేదిక జిల్లాప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి రహంతుళ్ళ, జిల్లా కార్యదర్శి మోహన్ బాబు, సాంస ృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివరామి రెడ్డి, నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి శివ శంకర్, పట్టణ ఉపాధ్యక్షులు నబి రసూల్, సభ్యులు జమాల్ బాష,ప్రభు నైవేద్యం, పాస్టర్ జోషఫ్ మరియు ఆల్ మద ద్ ఫౌండేషన్ కంప్యూటర్ సెంటర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకముల రహీం మాట్లాడుతూ న్యాయవాది రాజేష్ రెడ్డి తన వ ృత్తి ధర్మాన్ని నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ వివిధ సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ ఒక సామాజిక బాధ్యత గల పౌరుడిగా బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న న్యాయవాది రాజేష్ రెడ్డి కి ప్రభుత్వాము గుర్తించి వారికి ఏపీపీగా బాధ్యతలు అప్పగించినందుకు మా ఐక్యవేదిక తరపున ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మన్నెం జానయ్య మాట్లాడుతూ రాజేష్ రెడ్డి సేవా భావముతో మంచి సేవలు అందించి మరెన్నో ఉన్నత పదవులు పొందేవిధముగా దేవుడు ఆశీర్వదించాలని కోరారు ఏపీపీగా నియమితులైన ఎస్ ఎన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు నాకు ఏపీపీగా నియమించడం దానికి సహకరించిన వారికి అందరికీ ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలుపుతూ తమ దగ్గరకు వచ్చిన బాధితులకు చట్టపరంగా రాజ్యాంగబద్ధంగా తగిన న్యాయం చేసే విధంగా నా వంతు బాధ్యతగా నేను పని చేస్తానని తెలియజేయడం జరిగింది.

ఆ తర్వాత సభ్యులు శాలువ, మెమంటోతోరాజేష్ రెడ్డి ని ఘనంగా సన్మాణించడం జరిగింది.





# లింగాపురంలో సంచార వైద్య శిబిరం

### వైద్యాధికారిగా హేమంతా సమీరా



**మన్యాకుమారి పల్లె వెలుగు జూలై 14** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో సోమవారం సంచార వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏమంత సమీరా వైద్యాధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ వైద్యాధికారిగా పనిచేస్తున్న కిరణ్ కర్నూలు జిల్లా అర్ధగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయ్యారు. వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన హేమంతా సమీరా తొలిసారి లింగాపురం గ్రామంలో సంచార వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గర్భవేతులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు బీపీ, షుగర్, ఉన్న బాధితులను గుర్తించి వైద్య పరీక్షలు చేశారు. స్థానిక అంగన్వాడి కేంద్రానికి వెళ్లి అక్కడ పిల్లలను పరిశీలించారు. ఎత్తుకు తగ్గట్టుగా బరువు ఉన్నారా లేదా అన్న విషయాలను గురించి పిల్లలను పరిశీలించి అటువంటి వారిని గుర్తించి పౌష్టికాహారం, న్యూట్రిషన్ శానిటేషన్, తదితర వాటిని గురించి అక్కడి వారందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్ పి తోపాటు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం.

## ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు ప్రజా ఉద్యమం.



**పల్లె వెలుగు నంద్యాల.** సూపరిపాలన తొలి అడుగు 13వ రోజు కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి .ఫరూక్,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాలతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో వార్డులో అమలు చేసిన సంక్షేమ పథకాలు మరియు అభివ ృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని మై టీడీపీ యాప్ ద్వార నమోదు చేసుకొని ఆ సమస్యలను త్వరలోనే మా మంత్రి ఎన్ ఎం డి.ఫరూక్, వారి కుమారులు ఫిరోజ్,ఫయాజ్ ల ద్వారా పూర్తి చేసేందుకు క ృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,చిన్న రాముడు, ఉజార్ బాష,ధనుంజయుడు,శంకర్ తదితర టీడీపీ నాయకులు, బూత్ ఇంచార్జ్ లు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన... ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో సాగిస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు... కార్యక్రమంలో భాగంగా ఎంపీ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకోవడంతో పాటు , కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమం పథకాలను వివరించారు... ప్రభుత్వ పథకాలు అందని లబ్దిదారులకు అన్ని పథకాలు అందిస్తామని ఎంపీ తెలిపారు...ఈ కార్యక్రమంలో గ్రామం టిడిపి నాయకులు క ృష? యాదవ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థుల భవిష్యత్తు ఉద్యోగ అవకాశాల్లో గణనీయమైన మార్పు

## -శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల

**నంద్యాల ప్రతినిధి. జూలై 14 . (పల్లె వెలుగు ):**: శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్త) విద్యార్థుల విదేశీ భాషా నైపుణ్యాలను అభివ ృద్ధి చేయడంలో మరో ముందడుగు వేసింది. కళాశాల కెరీర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో, హైదరాబాద్‌కు చెందిన ఫ్లున్సైఓ

సంస్థ తో కలిసి స్పానిష్ భాషా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ సమజ్ఞాపక ఒప్పందం ప్రకారం, స్పానిష్ భాషలో ఏ1 స్థాయి శిక్షణ కల్పించబడనుంది. ఈ కార్యక్రమం జూలై 15, 2025 నుండి ప్రారంభమై రెండు నెలల పాటు కొనసాగనుంది. ప్రత్యేకంగా రెండవ సంవత్సరం విద్యార్థులందరికీ ఈ శిక్షణను అందించనున్నారు.స్పానిష్ భాష ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది మాట్లాడే భాషలలో ఒకటి. యూరోప్, దక్షిణ అమెరికా, అమెరికా వంటి దేశాల్లో స్పానిష్ భాషకు విస్త ృతంగా వినియోగం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు పొందాలనుకునే విద్యార్థులకు స్పానిష్ భాష తెలిసి ఉండడం ప్రత్యేకమైన మేలు చేస్తుంది. అంతేకాకుండా, భాషా నైపుణ్యం ద్వారా బహుళ సంస్కృతి అవగాహన మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి.ఈ శిక్షణ పూర్తిగా ఆఫ్‌లైన్ తరగతుల రూపంలో నిర్వహించబడుతుంది. ఫ్లున్సైఓ సంస్థ యొక్క నిపుణులచే రూపొందించిన సుదీర్ఘమైన మరియు శాస్త్రీయ పద్ధతులపై ఆధారితమైన శిక్షణ మాడ్యూల్స్ ఆధారంగా విద్యార్థులకు అభ్యాసం అందించబడుతుంది.ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు ఉద్యోగ అవకాశాల్లో గణనీయమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఉంది" అని తెలిపారు.



# నేషనల్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కార్యక్రమాల ఏర్పాటు.

**రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.**

**అతివేగం అత్యంత ప్రమాదకరం.**

**నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా .**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆలోన్స్ ఐపీఎస్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని నేషనల్ డిగ్రీ కాలేజ్ వద్ద విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భరేగా ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ ఇప్పటికే ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో వివిధ రకాలుగా నంద్యాల పట్టణంలో స్కూల్,కళాశాలలో ముఖ్యమైన కూడళ్లలో విద్యార్థిని విద్యార్థులకు,ఆటో డ్రైవర్లకు ఆటో స్టాండ్ ల,ఇతర వాహన డ్రైవర్లకు వివిద మార్గాల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి,రోడ్డు భద్రత నిబంధనలు మరియు ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు సులువుగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు . ఎందుకనగా రోడ్డు ప్రమాదాల బారిన ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు ఎవరు పడకుండా వారి జీవితాలను నష్టపరచుకోకుండా ఉండాలని మా పోలీస్ అధికారుల ఆదేశాలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నంద్యాల పట్టణంలో సుమారుగా నేను ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా చార్జి తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు విద్యార్థులలో చాలా తక్కువ మందికి చలానాలు విధించడం జరిగింది. కానీ కొంతమంది యువత మితిమీరిన వేగంతో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు కారణమై తీవ్రమైన గాయాల పాలవడమే కాకుండా ప్రాణాలు కోల్పోతూ ఇతరులను కూడా ప్రమాదంలో నెట్టే అవకాశం ఉంది. రోడ్డు ప్రమాదాలకు గురైన వ్యక్తులు జీవితంలో కోలుకోవాలంటే చాలా సమయం పడుతుంది. హెల్మెట్ ధరించడం అంటే కేవలం మోటార్ వాహన చట్టంలోని నిబంధనల కోసమో లేక పోలీసులు వేసే జరిమానా నుంచి తప్పించుకోవటం కోసమో హెల్మెట్‌ను ధరించడం కాకుండా మన భద్రత కోసం, మనపై ఆధారపడి ఉన్న వారి కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా హెల్మెట్ దరించాలి.కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించడంతోపాటు ప్రతి ఒక్కరూ లైసెన్స్ మరియు వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



విద్యార్థులకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు . ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు,వాహనానికి కావలసిన సరైన ద ృవపత్రాలు కలిగి ఉండాలి. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. మధ్యం సేవించి వాహనాలు నడుపరాదు. నిభందనలకు వ్యతిరేకంగా వన్ వే లో రాంగ్ రూట్ ప్రయాణం చెయ్యరాదు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన కూర్చోవడం వంటివి చేయరాదు. మితిమీరిన వేగంతో వాహనాలు నడుపరాదు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు. వాహనాలకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి. రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయి కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు.

# అర్జీలను సత్వరమే పరిష్కారించాలి





**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 22 అర్జీలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కారించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌యస్ 22 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. వెంకటాద్రి కాలనీ నందు తమ ఇళ్ళ వద్ద పైప్‌లైన్ వేయించాలని స్థానికురాలు బొగ్గుల రాజేశ్వరి విన్నవించారు. 2. క్లాప్ ఆటో డ్రైవర్లకు బకాయి వేతనాలను చెల్లించాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు చూపించాలని సిఐటియూ ప్రతినిధులు అంజి, మద్దిలేటి, అశోక్, తదితరులు కోరారు. 3. హెచ్‌డిసిటి ఆసుపత్రి నుంచి బియస్ఎన్ఎల్

కార్యాలయానికి వెళ్ళు మార్గంలో, సీతారామనగర్, కారల్ మార్క్స్ నగర్ నందు వీధి దీపాల సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. 4. పెద్దపాడు లక్ష్మి విల్లాస్ వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పి.కాశిరెడ్డి, వి.లక్ష్మి, సంజన్న, తదితరులు కోరారు. 5. ఏ.క్యాంపు భరత్ నగర్ నందు మౌలిక సదుపాయాల కల్పించాలని సరోజమ్మ, వేణుగోపాల్ తదితరులు కోరారు.

# నిరుద్యోగ భృతి ఇస్తానని యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం-ఏ ఐ వై ఎఫ్.







**నిరుద్యోగుల పొట్ట కొడుతున్న కూటమి ప్రభుత్వానికి ఉద్యమ సెగ తప్పదు.**

**ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్రంలో ఉన్న యువత ఉద్యోగాల కోసం, నిరుద్యోగ భ ృతి కోసం పోరాటాలు నిర్వహించాలని నంద్యాల పట్టణంలోని వివిధ కోచింగ్ సెంటర్లలో సంతకాల సేకరణ చేసి, కరపత్రాలు పంచడం జరిగిందని ఏ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు తెలిపారు.

**20 లక్షల ఉద్యోగ ఉపాధి కల్పన ఎక్కడ సీఎం .?** ఏడాది పాలనలో యువతకు ఇచ్చిన హామీలపై నోరు ఎత్తని కూటమి ప్రభుత్వం. నిరుద్యోగ భృతి ఇస్తానని యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల పట్టణంలో వివిధ కోచింగ్ సెంటర్లలో కరపత్రాలు పంచడం జరిగింది ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఒక్క నంద్యాల జిల్లా వ్యాప్తంగా లక్ష్యలాది మంది నిరుద్యోగులు ఉన్నారంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య ఏ రకంగా ఉందో ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ. 3 వేలు చొప్పన నిరుద్యోగ భ ృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ భ ృతి ఇవ్వడం లేదన్నారు.నిరుద్యోగ భ ృతి వస్తే పోటీ పరీక్షలకు శిక్షణ పొందుదామని నిరుద్యోగ భ ృతి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను నట్టేట ముంచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' ప్రకారం 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందన్నారు. రాష్ట్రంలో 18 నుండి 50సం౹౹ల మధ్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మంది ఉన్నారని, ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నా యన్నారు. వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షల మంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం గా మారిందన్నారు.నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు.ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతోఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి ఏఐవైఎఫ్ పిలుపు నిస్తోందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో యువతకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.నిరుద్యోగ భ ృతి నెలకు రూ. 3 వేలు ఇవ్వాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖాలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేసి అమరావతిని ఫ్రిజోన్ గా ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కోసం నిరుద్యోగ అర్జీ స్వీకరణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి జి ప ృథ్వీ కుమార్ నందికొట్కూరు ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి రమేష్, శ్రీశైలం ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మయ్య, మహేష్, ప్రవీణ్ ఏ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు విషు? ఏ ఐ వై ఎఫ్ నాయకులు, రాజు , శివ,శ్రీరామ్,చంద్ర, అరుణ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**నిన్న క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి**

**కవిత అనుచరులు విధ్వంసం సృష్టించారని**

**మండలి చైర్మన్‌కు ఫిర్యాదు**

తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను కోరినట్లు తీన్మార్ మల్లన్న వెల్లడి నిన్న తనపై హత్యాయత్నం జరిగిందని, ఈ విషయంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. కవిత అనుచరుల విధ్వంసాన్ని ఆయన ద ృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి జరిగింది. ఈరోజు మండలి చైర్మన్?ను కలిసిన మల్లన్న దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనుచరులు క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చి చేసిన విధ్వంసాన్ని చైర్మన్‌కు వివరించానని తెలిపారు. డీజీపీని కూడా కలిసి ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు. కార్యాలయంపై దాడి నేపథ్యంలో తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను కోరానని తీన్మార్ మల్లన్న తెలిపారు.

# పేరూరు పంచాయతీ కార్యదర్శిగా విజయ.



రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలంలోని పేరూరు సచివాలయం పంచాయతీ కార్యదర్శిగా విజయ బాధ్యతలు స్వీకరించారు. శిరివెళ్ల మండలం వనికెందిన్నె పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న విజయను పేరూరు పంచాయతీ కార్యదర్శి గా బదిలీపై ఉన్నతాధికారులు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఇన్ని రోజులుగా పేరూరు ఇన్చార్జి కార్యదర్శిగా ముత్తలూరు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ఇన్చార్జిగా ఉంటున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి (నాని) జన్మదిన వేడుకలు.



0ంతరుద్రవరం. పల్లె వెలుగు : ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి (నాని) జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారు శాల 4 రోడ్డు కూడలిలో మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి జన్మదిన వేడుకల సందరరేగా మండలంలోని ప్రతి గ్రామం నుంచి వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకొని బాణాసంచా పేల్చి మాజీ ఎమ్మెల్యే చిత్రపటం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ప్రసాదరెడ్డి, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు ఎర్రం నర్సిరెడ్డి. యువ నాయకులు హరి నారాయణ, బాబు హుస్సేన్,ఎంపీపీ మబ్బు బాలస్వామి. మాజీ జెడ్పిటిసి అన్నల దాసు బాబు. కోటకొండ సర్పంచ్ దేగాని వెంకటేష్,బాలేశ్వర్ రెడ్డి, కాంతారెడ్డి, రమణారెడ్డి,మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు కొల్లం పుల్లయ్య, కేసీ నరసింహులు, బైరి బ్రహ్మం దేవగుడి జాకీర్ హుస్సేన్. నెంబర్ వన్ హుసేని. బండారు పెద్దన్న. లింగం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా. ఖాదర్. డిష్ భాస్కర్ నరసింహయ్య వార్డు నెంబర్ శివరామయ్య. ఆలమూరు జయరాముడు. మాధవ్ గౌడు, ముత్తలూరు బాల నరసింహారెడ్డి వార్డు నెంబర్ కాశి. వార్డు నెంబర్ వెంకట చంద్రుడు పాల్గొన్నారు.

# ఖలీల్ సిద్ధిఖీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఎస్ ఎస్ సి 2004-05 బ్యాచ్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల ఎన్జీవోఎస్ కాలనీ రోడ్డులో ఉన్న ఖలీల్ సిద్ధిఖీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 30 మంది విద్యార్థులు 20 ఏండ్ల తరువాత అదే పాఠశాలలో ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షునిగా పూర్వపు విద్యార్థి ముద్దం నాగ నవీన్ వ్యవహరించగా స్కూల్ మేనేజర్ ముస్తాక్, ఉపాధ్యాయులు రిటైర్డ్ హెచ్ఎం నాగేశ్వర్ రెడ్డి, హెచ్ఎం సిద్ధికి, అస్మద్దిన్, మస్తాన్, ఖదీర్, అంజద్ భాషా మాట్లాడుతూ తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను గుర్తించుకుని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం పూర్వపు విద్యార్థులు అందరూ కలిసి ఒక బీరువాను స్కూలుకి బహుకరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మురళి, సుబ్బరాయుడు, యునస్, ఇరాన్ దాదా, ఫయాజ్, సంజీవ, శ్రీరామ్, రమీజా, రేష్మ, పద్మావతి, భరణి, విజయ, రాజేశ్వరి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# హరినగరంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి జన్మదిన వేడుకలు.

రుద్రవరం. పల్లె వెలుగు: మండలంలోని హరినగరం గ్రామంలో సోమవారం ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి (నాని) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా వైసిపి నాయకుడు సవరం నాగ ముని ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి చిత్రపటం ముందు బాణాసంచ పేల్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామములోని నాయకులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక 2వ రోజు సమ్మె -సీఐటీయు.

## ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్పాలని సిఐటియు పిలుపు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ లలో పనిచేసే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులంతా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం వలన 12వ తేదీ అర్ధరాత్రి నుండి నేడు రెండు రోజుల సమ్మె లో పాల్గొంటున్న కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని, ప్రజల ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన రాబోయే కాలంలో ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ప్రజలకు నీరు అందకపోవడం, వీధిలైట్లు వెలగకపోవడం, వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యమే దానికి ప్రజా ప్రతినిధులు, కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ప్రజలు అర్థం చేసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,కే మహమ్మద్ గౌస్ లతోపాటు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, మరి కొంతమంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని అన్నారు. పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మ ృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర?యం మేరకు ఆప్కాస్ ని రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికుల అందరికీ వర్తించేలాగున జీవో వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే తల్లికి వందనం అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని వెంటనే తల్లికి వందనం కూడా ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అందేలాగున చూడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని చెప్పినారని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు పట్టణమంతా ప్రజలకు మంచినీరును విడుదల చేయడంలోనూ విద్యుత్ అంతరాయం కలగకుండా చేయడంలోనూ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని అటువంటి కార్మికులకు కుటుంబాలలో ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం కోసము తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని సమస్తరం నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేశామని, ఇప్పుడు ప్రజలకు నీరు, కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపి వేయడం జరిగిందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.




# రైతులకు అందుబాటులో యూరియా..

## ఆందోళనలు చెందవద్దు..

## మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.



మహానంది, పల్లె వెలుగు యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని సహకార సొసైటీ ద్వారా రైతులకు పంపిణీ చేసే యూరియా పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతుల అవసరాల నిమిత్తం వారికి కావాల్సిన యూరియాను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో అందజేస్తామని రైతులకు తెలపడం జరిగిందన్నారు. ఏ ప్రాంతానికి ఎంత మోతాదులో అవసరమో, దానిని బట్టి రైతులకు అన్ని సహకార సంఘాల ద్వారా అందజేస్తామని భరోసా ఇచ్చారు.ప్రైవేటు డీలర్లు యూరియా కొరత స ృష్టిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా, డి ఏ పి, ఇతర రసాయనిక ఎరువులు రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సందర్భంలో రైతులు అపోహలతో అదనపు నిల్వలు ఉంచుకోవద్దన్నారు.రైతులు తమ పంట పొలాల్లో అవసరమైన మేరకే రసాయనికి ఎరువులు వినియోగించుకోవాలని సూచించారు.



# డప్పు పెన్షన్ ఆన్ లైన్ విడుదల చేయాలి : బి కరుణాకర్

## ఏపీడీకేఎస్ జిల్లా కార్యదర్శి

గూడూరు పల్లె వెలుగు జూలై 14 డప్పు కళాకారుల పెన్షన్ ఆన్లైన్ ను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి బి కరుణాకర్ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలోని సిఐటియు మండల కార్యాలయంలో డప్పు కళాకారుల ముఖ్య కార్యకర్తల సమావేశం సంగం మండల అధ్యక్షులు భగవంతు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి బి కరుణాకర్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం భాస్కర్, ఏపీ డీకేఎస్ మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం రోజులు పూర్తి చేసుకున్నా నేటికి డప్పు కళాకారుల పెన్షన్ ఆన్లైన్ ను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పెన్షన్ ఆన్లైన్ ను విడుదల చేయడంతో పాటు పెన్షన్ నమోదు వయసును 45 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. తరతరాలుగా అంటరానితనాన్ని అవమానాన్ని భరిస్తూ సమాజమంతటికి ఉపయోగపడే సాంప్రదాయకళ గా ఉన్న డప్పు కళ పెన్షన్ ను 7 వేలకు పెంచాలన్నారు. జూలై 15న నాగులాపురంలో జరిగే మండల డప్పు కళాకారుల జనరల్ బాడీ సమావేశానికి డప్పు కళాకారులంతా అత్యధిక సంఖ్యలో హాజరై డిమాండ్ల సాధనలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో డప్పు కళాకారుల సంఘం మండల నాయకులు గూడూరు ఏసేపు, తిమ్మప్ప, గుడిపాడు నాగరాజు, వెంకటేశ్వర్లు, సనగండ్ల శేషన్న, బుడ్డన్న, రత్నమయ్య, జూలకల్లు ప్రభుదాసు, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశైల మహా క్షేత్రంలో దర్శనాల కేటుగాళ్లు





పల్లె వెలుగు శ్రీశైలం... శ్రీశైల మహా క్షేత్రంలో దర్శనాల విషయంలో రోజు రోజుకీ కేటుగాల హవా ఎక్కువవుతుంది. ఇదే కోణంలో నేడు శ్రీశైలమక్షత్రంలో ఒక కేటుగాడు మహారాష్ట్రకు చెందిన వ్యక్తుల నుండి అభిషేకం పేరు చెప్పి 15 వేల రూపాయలను కాజేసి వారికి మాత్రం 150, 300 రూపాయల టికెట్లు తీసుకొని దర్శనానికి తీసుకెళ్లాడు ఈ విషయాన్ని గరగుడిలో ఉండే ఏ.ఈఓ గమనించి టికెట్లు చెక్ చేయగా ఈ కేటుగాడి విషయం బయటకు వచ్చింది. వెంటనే స్పందించిన ఆలయ అధికారులు భక్తుల నుండి జరిగిన విషయాన్ని తెలుసుకొని భక్తుల వద్ద నుండి ఫిర్యాదు స్వీకరించి అతనిపై చర్యలు తీసుకునే విధంగా పోలిసలకు సమాచారం అందించగా పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నారు.

# మైనార్టీ మంత్రిగా ఉండి ముస్లింలకు మీరేం చేశారో చెప్పండి

## టిడిపి యువ నాయకులు సయ్యద్ సలీం,సయ్యద్ సాదిక్



యర్రగుంట్ల జూలై 14 పల్లె వెలుగు యర్రగుంట్ల టిడిపి కార్యాలయంలో టిడిపి యువ నాయకులు సయ్యద్ సలీం,సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు మాజీ ఉపముఖ్య మంత్రి అంజాద్ బాషా గత 5సంవత్సరాలు అధికారంలో ఉండి కడప జిల్లాకు ఎటువంటి మేలు చేసారో చెప్పి మా నాయకుల గురించి మాట్లాడాలి.కడప జిల్లాలో హుజహౌజ్ కట్టించిన ఘనత తెలుగుదేశం పార్టీది మైనారిటీ మంత్రిగా ఉండి అందులోను కడప జిల్లా వాసిగా ఉండి ఎంత దుర్గతి పట్టించారో కడప జిల్లా ప్రజలకు తెలుసు దూలహన్ పథకం ద్వారా లక్ష రూపాయలు అన్నారు కదా ఎంత మందికి ఇచ్చారో మీరు చెప్పాలి. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నపుడు మస్జీద్ ఈమమ్ లకు మౌజన్ లకు జీతాలు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ మీరు కడప జిల్లాలోని మైనారిటీ లకు ఏం మేలు చేసారో చెప్పండి. మైనార్టీ లకు 4 శాతం రిజర్వేషన్ కింద ఎంత మంది నిరుద్యోగ యువతకు మీరు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఎన్ని మసీదులు, స్మశానాల వాటికలు, ఈద్గాలు, ఈద్గాలకు మరమ్మతులు చేపించారు. కేవలం మీ నాయకుడి దగ్గర మెప్పుకోసం ఏదో మాట్లాడాలి అని మీరు మాట్లాడుతున్నారు తప్ప మీరేం చేసింది ఏమీ లేదు. అభివ ృద్ధి అంటే టిడిపి ప్రభుత్వం లోనే జరుగుతుంది. ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసింది కూటమి ప్రభుత్వం నిజ నిజాలు తెలుసుకొని మీరు మాట్లాడాలని వారు పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల ఓట్ల ద్వారా గెలిచిన మీరు కడపలో ఎంతమందికి మైనార్టీలకు న్యాయం చేయగలిగారో ఈ జిల్లా వాసులకు తెలుసు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా షంషీర్ భాష..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన షేక్ షంషీర్ భాషను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా నియమించినట్లు సోమవారం ఆయన తెలిపారు. ఆయన సేవలను గుర్తించి మండల అధ్యక్షుడుగా నియమించినట్లు పేర్కొన్నారు.పార్టీ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి అప్పజెప్పినందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి క ృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, వైస్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీజీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, జిల్లా కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ లకు క ృతజ్ఞతలు తెలిపారు.

# కల్తీ కల్లు

## తాటి వనం లేకపోయినా తాటికల్లు అని చెప్పి కల్తీ కళ్ళు వ్యాపారం.



ఆదోని పల్లె వెలుగు జూలై 14 ఆదోనిలో కల్లు దుకాణాలకు నాణ్యమైన, కల్తీలేని సహజమైన తాటికల్లు సరఫరా చేయాలని ప్రభుత్వానికి యమ్.హెచ్.పి. సమితి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఆదోని చుట్టుపక్కల ఎలాంటి తాటివనములు లేనప్పటికీ ఇంత మోతాదులో కల్లు ఎక్కడి నుంచి వస్తుందో అర్థం కావడంలేదు.ఒకవేళ కల్తీకల్లో, కెమికల్ తో తయారు చేసిన కల్లు సరఫరా అయితే అది చాలా ప్రాణాంతకమైనటువంటి కల్లుగా పరిగణించాలి.కల్తీకల్లు తాగడం వల్ల రకరకాల రోగాలకు గురవుతున్నారు.అనేఖ మంది ప్రాణాలు కోల్పోవడం కూడా జరుగుతోంది. కాబట్టి ప్రభుత్వం కల్తీ కల్లు పై ద ృష్టి సారించి కల్తీ కల్లు అమ్మకాలు, రవాణా అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా కల్తీ కల్లు మరియు వైన్స్ షాపుల అక్రమాలు అరికట్టడంలో విఫలమైన ఆదోని ఎక్సైజ్ సీ.ఐ. ని బదిలీ చేయాలని ప్రభుత్వానికి మరియు ఉన్నతాధికారులకు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేయటం జరిగింది.

# నేటి నుండి పి 4 గ్రామసభలు





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 14: ఆదర్శ కుటుంబముగా ఎన్నికైన వారు బంగారు కుటుంబములుగా దత్తత తీసుకున్నట్టు గాను ఆయా సచివాలయాల్లో మంగళవారం నాటి నుండి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ఎంపిడిఓ రామక ృష? వేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న చిన్నదేవలాపురం, లింగాపురం గ్రామాలలోనూ ఈ నెల 16న బండి ఆత్మకూరు ఒకటి బండి ఆత్మ రెండు సచివాల యాలలోను, సంత జూటూరులోనూ, ఈనెల 17న పార్నాపల్లె లోను, 18న ఏ కోడూరు, బి కోడూరు లోనూ, 22న సింగవరం, కడమల కాలవలోను, 23న ఈర్నపాడు, ఎర్రగుంట్ల లోను, 24న భోజనం పెద్దదేవళాపురం, నారాయణపురం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# దొరికితే దొంగ దొరక్కపోతే దొర

## ఉద్యోగాల భక్తి ల పై విచారణ జరిపించాలి.

## ఎమ్ హెచ్ పి ఎస్ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్.

ఆదోని పల్లె వెలుగు జూలై 14 ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పాలనలో దొరికితే దొంగలు దొరక్కపోతే దొరలు అన్న చందంగా ఉంది వ్యవహారం.ఆదోనిలో ఎమ్మెల్యే పార్థసారథి పాలనలో కొత్త ఉద్యోగాల భర్తీలలో రోజుకో అవినీతి కేసు బయటపడుతోంది. కావున ప్రభుత్వం పార్థసారథి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ఆదోనిలో జరిగిన అన్ని ఉద్యోగాల భర్తీల పై విచారణ జరిపించాలని ప్రభుత్వానికి యమ్.హెచ్.పి. సమితి తరపున డిమాండ్ చేస్తున్నాము.ఆంధ్ర రాష్ట్ర పాలకవర్గం అయిన టిడిపి కూటమిలో ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి పాలన ఒక చీకటి అధ్యాయం. కావున ప్రభుత్వం ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి మరియు కొందరు ఆయన అనుచరుల అవినీతి ఆరోపణల పై ప్రభుత్వం ద ృష్టి సారించాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని మనవి చేసుకుంటున్నాము. ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఆదోనిలో అవినీతి అడ్డుకట్ట వేయటం కోసం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పూర్తి సమాచారాన్ని అందిస్తూ సహకరిస్తోందని ఆదోని ప్రజలకు మనవి చేసుకుంటున్నాము. కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్, మరియు సమితి గ్రామీణ నాయకులు సద్దాం హుస్సేన్, నరేంద్ర యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.



# కొప్పర్తి గ్రామ పంచాయతీలోని జగనన్న కాలిని లేఔట్ లో మౌలిక వసతులు కల్పించాలి

## ఆర్ఎంపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల రమణయ్య డిమాండ్

**కడప ఇన్చార్జ్ జూలై 14 పల్లె వెలుగు** సోమవారం కడప కార్పొరేషన్ లో జరిగిన గ్రీవెన్స్ లో రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ కు ఆర్ఎంపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల రమణయ్య వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ కొప్పర్తి జగనన్న కాలనీలలో మౌలిక వసతులే న వీధిలైట్లు తాగునీరు రోడ్లు ఏర్పాటు చేయాలి గత ప్రభుత్వం పత్తిస్నాత్మకంగా ఇండ్లు లేని పేదలందరికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో కడప నగరం కార్పొరేషన్ పరిధిలో కొప్పర్తి జగనన్న లేఅవుట్లో దాదాపుగా ఆరువేల ఇండ్లను ఇవ్వడం జరిగింది దాదాపుగా నాలుగు వేలు ఇండ్లు పూర్తయినాయి అప్పో సప్పో చేసుకొని ప్రైవేటు వడ్డీ వారి దగ్గర మూడు రూపాయలు నాలుగు రూపాయలు వడ్డీలకు తెచ్చుకొని ఇల్లు పూర్తి చేసుకున్న ఇంట్లో ఉండడానికి మౌలిక వసతులు లేక తాగునీరు తెచ్చుకోవాలంటే ఐదారు కిలోమీటర్లు పోయి తెచ్చుకోవాలి అక్కడ బోర్లు ఉన్నా కూడా బోర్లను ఉపయోగించుకునే దానికి లేకుండా విద్యుత్ కనెక్షన్లు పైప్ లైన్ లను తొలగించి ఎక్కడ పడితే అక్కడ పడవేశారు అని అన్నారు వీధిలైట్లు ఉన్నాయిగానీ నిరుపయోగంగా ఉన్నాయి వాటికి కనెక్షన్లను తొలగించారు రాత్రిపూట అయితే అరణ్యంలో ఉన్నట్లు ఉంటుంది చుట్టూ పొలాలు కావున అడవి జంతువులు పాములు తేళ్లు ఎక్కడ వస్తాయ భయభ్రాంతులకు గురవుతూ బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు ఇప్పటికే కొంతమంది జీవనం కొనసాగిస్తున్నారు వారికి వాటర్ కోసం రెండు రోజుల ఒక వాటర్ ట్యాంక్ తెచ్చుకోవాలంటే 400 రూపాయలు వెచ్చించాలి ఈ బారాన్ని భరించలేక ఈ కాలనీ వాసులు ఇబ్బందులు




పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు వర్షము వస్తే ఈ రోడ్డు లో నడవడం ఆటోలో బైకు గాని పోవాలి అంటే చాలా కష్టం కాలనీ ని పరిశీలించి మాకు న్యాయం చేయండి గ్రామ ప్రజలు కోరుతున్నారు అని వారు తెలియచేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్కడ నివసిస్తున్న ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పిపించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీ లలో నివసిస్తున్న ప్రజలకు మెయిన్ రోడ్డు నుండి కాలనీ లోపలికి వెళ్ళాలి అంటే చీకటి పడితే దారిలో ఏముంటాయో తెలియక వారి బాధలు ఎవరికి చెప్పుకోలేక లబోదిభోమంటూ రోడ్డు వస్తే లేక ఎటువంటి రవాణా సౌకర్యం లేక చాలా అవస్థలు పడుతూ ఉంటే అటు కార్పొరేషన్ అధికారులు ఇటు రెవెన్యూ యంత్రాంగం పట్టినట్లు చూస్తూ ఉండడం చాలా హాస్యాస్పదం. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి వారికి రవాణా సౌకర్యం మరియు మెయిన్ రోడ్డు నుండి జగనన్న కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు లే జగనన్న కాలనీలో నివసించే ప్రజలందరినీ ఏకం చేసి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిఐ జిల్లా కార్యదర్శి కొడవటికంటి నాగరాజు మరియు కడప నగర నాయకులు రమేష్, సుబ్బరాయుడు , మల్లారెడ్డి, రవి, లక్ష్మీదేవి, నాగ మునెమ్మ, రమాదేవి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**ఆదోని పల్లె వెలుగు జూలై 14** ఈ రోజు ఆదోని టిడిపి ఇంచార్జి మీనాక్షి నాయుడు అన్న సహకారంతో ఇందిరా నగర్ టిడిపి ఇంచార్జి రామక ృష? అడ్వకేట్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా నగర్ ప్రజల కోరిక మేరకు నూతన విద్యుత్ స్తంభాలను విద్యుత్ ఇందిరా నగర్ జూనియర్ లైన్మెన్ ఈశ్వర్ నాయక్ నేత ృత్వంలో టిడిపి నాయకులు దగ్గరుండి స్తంభాలను పాథించడం జరిగింది. ఈ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఇబ్బందులు ఉండవు అని,ఈ యొక్క సమస్యను పరిష్కరించిన టిడిపి ఇంచార్జి మీనాక్షి నాయుడు అలాగే విద్యుత్ అధికారులకు ఇందిరానగర్ ప్రజల తరుపున నమస్కారాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వలి,గౌస్,బాలు,శరభ రాజేష్, వీరాంజి పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి

**దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్లో వసతి కల్పించాలి.**

**బీసీ సంక్షేమ శాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు.**



**ఆదోని పల్లె వెలుగు జూలై 14** ఈరోజు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ హాస్టల్ లో దరఖాస్తు చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ లో వసతి కల్పించాలని ఆదోని పట్టణంలో సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఇంచార్జ్ శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు శశిధర్ మాట్లాడుతూ బీసీ హాస్టల్ లో విద్యార్థులకు హాస్టల్లో వసతి కల్పించలేకపోవడం వల్ల విద్యను మధ్యలోనే ఆపేసిన పరిస్థితి కనబడుతుంది ఆదోని వెనుకబడిన ప్రాంతం కావున పేద విద్యార్థులు ద్రుష్టిలో ఉంచుకొని హాస్టల్లో దరఖాస్తు చేస్తున్న ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్లో వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.

# చెరుకూరి వారి భూ దోపిడీ లో మాయాజాలం.. 100 కోట్లు విలువైన భూములు



**దాదాపు వంద కోట్ల రూపాయల భూముల హస్తగతం.**

**అధికారుల్ని భయపెట్టి, మభ్యపెట్టి రికార్డులను తారుమారు చేశారు.**

**అర్మికోటాలో ఎన్ని సార్లు భూము లు పొందుతారు.**

**చెరువు పంట కాలువల ఆక్రమణ తొలగించు.**

**నీటి సంఘం చైర్మెన్ కు సవాలు**

**పోరుమామిళ్ల జూన్ 14 పల్లె వెలుగు** తనకున్నదన,కండ,రాజకీయబలానికి, మాయలకు అడ్డవ్వరొస్తారు వచ్చినా తట్టుకోగలరా అనే ధైర్యం తో తెలుగుదేశం పార్టీ అధికా రాన్ని అడ్డుపెట్టుకొని ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ పాగా వేసి భూదోపిడిక శ్రీకారంచుట్టిఅధికారు లను నయానో,భయానోభయపెట్టి, మభ్య పెట్టి, ప్రలోభపెట్టితనదారిలో కి తెచ్చుకొనిరాత్రికి రాత్రికిరికార్డులు తారుమారు చేసి రిజిస్ట్రేషన్లు చేసి భూఆక్రమణలు,కబ్జాలకు తెరలేపి వారి సొంతంచేసు కోవడంచెరుకూరి వారిభూమాయఅనివైస్సార్సీపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారా యణ రెడ్డి ఆగ్రహంవ్యక్తం చేశారు. ఆయన తన స్విమ్మింగ్ పూల్ ఆవ రణలోమీడియాసమావేశం జరిగింది. ఈసందరరేగాఆయనమాట్లాడుతూకమ్మవారిపల్లిగ్రావ ానికి చెందిన అది ప్రభుత్వ చెరుకూరివాళ్ళుఖాళీ స్థలంకనిపిస్తేచాలుఅక్కడఆక్రమణలకుశ్రీకారం చుట్టి భూ రికార్డులు తారుమారుచేసిఇప్పటివరకుచెరుకూరి వారి భూదోపిడీ మాయలో దాదాపు100కోట్లువిలువచేసేభూములుఉన్నాయన్నారు. కడపజి ల్లా పోరుమామిళ్లమండలంరంగసముద్రం గ్రామపంచాయతీ లోని కమ్మవా రిపల్లిగ్రామానికిచెందినరంగసముద్రం చెరువు ఆయకట్టు చైర్మెన్ గా ఉన్న చెరుకూరి వీర చెంద్రాయుడు భూ ఆక్రమణలులేకుండాతొలగించా లని,లేకుంటే నిరాహారదీక్షచేస్తామనిఇస్తున్నారన్నారు. మొదటనీచెరుకూరివారి 100కోట్లభూఆక్రమణ,దోపిడీ ని భయటకు తీసి ఆతర్వాతమిగిలి న వారిని తీసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. తెల్లరేషన్ కార్డు కూడా నొచుకొని కోట్ల రూపాయల క్లాస్ 1 కంట్రాక్టర్ అయిననీఅంతులేని భూ దోపిడీఅందరికీతెలియదాఅన్నారు.

**నీ భూ బాగోతం ఒకసారి చూడు:** రంగసముద్రం గ్రామ రెవెన్యూపొలం లో సర్వే నెంబర్ 75 లో 3.22ఎకరా లు దాదాపు 5 కోట్లురూపాయలు విలువ చేసే 2017అసైన్మెంట్ లో డికేటి పట్టాలుపొందినట్లుఅడంగల్, 1బి లు చెబుతున్నాయన్నారు. నీవు ఎలా అర్హుడవు అవుతావు ?అని ప్రశ్నించారు. సర్వేనెంబర్ 419లో 0.74 సెంట్లు అనువంశికం కిందఆన్ లైన్ లో ఎక్కించారు. అలాగే 432 లో 0.94 సెంట్లు అను వంశికం కింద ఆన్ లైన్లోఎక్కించారు. ఇదిచుక్కల భూమి కాదా? నీకు ఎలా అనువంశి కం అవుతుంది?. మీ అన్న అయినా చెరుకూరి చెన్నక ృష?య్యతండ్రిచెన్న కేశవులు సర్వే నెంబర్ 62,63 లలో దాదాపుగా 80 కోట్ల రూపాయలు విలువచేసేభూములనుతారుమారు చేసి రికార్డులలోడికేటి భూములను మాజీసైనికోద్యోగిచాటకొండునాగరాజు తండ్రి సూరయ్య అను వ్యక్తిపేరు మీదికి 04-07-2019 లో ఆన్ లైన్ లో మార్పించిఎన్ఒసికి,తాహాశీల్దార్ల తో కుమ్మక్కైలక్షలరూపాయలుఇచ్చి 2019 లో ఆన్ లైన్ లోకి ఎక్కించిన వెంటనే 10 సంవత్సరాల సీనియా రిటీ ని పెట్టి ఎన్ఒసి కాపీలు ఆర్డీఓ ని బురిడి కొట్టించలేదా? జిల్లా మేజిస్ట్రేట్ అయిన జిల్లా కలక్టర్ కి ఇదో మీ భూమి రికార్డులలో వివరా ల్లోకి పోతే 10-10-2012నుంచిఆన్ లైన్ లో డికెటి గా చెరుకూరి చెన్న క ృష?య్య పేరుమీద ఉన్న భూమిని మజీ సైనికోద్యోగి నాగరాజుతండ్రి సూరయ్య పేరుమీదకు రిజిస్ట్రేషన్ చేసినా దానిలో నీ పాత్రలేదాఅలాగే సుందరయ్య కాలనీకి దక్షిణ భాగాన ఉన్న సర్వేనెంబర్ 136-5 లో మాజీ సైనికోద్యోగి సి. నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో 5-00 ఎకరాలు ఆర్మీ కోటాల్లో భూములుపొందియు న్నారు. ఈభూమి మీద చెరుకూరి చెంద్రాయుడు 'పేరుతో మామిడి చెట్లు, 15%ఇ%30 అడుగుల పొడవున వేసియున్నారు. ఈ భూమి విలువ దాదాపు10కోట్లరూపాయలుపలుకుతుంది. ఇలాపొతేఇంకాఎన్నో భూ బాగోతాలు ఉన్నాయన్నారు. ఈ చాటకొండునాగరాజుతండ్రిసూరయ్యసర్వేనెంబర్62లో0.80సె ంట్లు, సర్వేనెంబర్ 63 లో 3.50 ఎకరాలు అలాగే 136-5లో5-00సి.

నాగరాజు తండ్రి సూరయ్య పేరు మీదఈదొంగ రికార్డులుపుట్టించిఇటువంటిపేర్లను వాడుకుంతున్నావు. కడపజిల్లాకలెక్టర్ ఇటువంటి వారిపైసమగ్రవిచారణ జరిపివీరిపైతగుచర్యలుతీసుకుని,పొలిసు కేసులు పెట్టి వాస్తవాలు బయుటకు తీసి వీరి పేర్ల మీద ఆన్ లైన్ నందు ఉన్న భూములను రద్దు చేసి వాటిని ప్రజా ప్రయోజనాలు కలిగే వాటికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# సిపిఐ ఆధ్వర్యంలో బనగానపల్లెలో జరిగే 7వ మండల మహాసభను జయప్రదంచేయండి ,



**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి:**-కొలిమిగుండ్ల మండలం ఏఐటీయూసీ, రైతుసంఘం యూనియన్ లోని సభ్యులు, కార్మికులు, కర్షకులు బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజలు సిపిఐ ఆధ్వర్యంలో చేపడుతున్నటువంటి ఏడవ మండల సభను జయప్రదం చేసి సభలో పాల్గొనాలి అంటూ సిపిఐ సెక్రెటరీ సంజీవులు ఆదేశించారు. సిపిఐ మండల సెక్రెటరీ సూర్యనారాయణ, ఏఐటియుసి మండల అధ్యక్షుడు వడ్డే మహేష్, రైతు సంఘం కన్వీనర్ పుల్లయ్య, ఆటో యూనియన్ సెక్రటరీ కంబగిరి స్వామి, నాగేంద్ర పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన నగరపాలక నూతన కమిషనర్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, కలెక్టర్‌కు కమిషనర్ పుష్పగుచ్చం ఇచ్చి, నగరాభివ ృద్ధిపై చర్చించారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే పుట్టా



**రాజుపాలెం మండలం జులై 14పల్లె వెలుగు** కేసీ కెనాల్ కు నీటిని విడుదల చేసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్... రైతులు సంతోషంగా ఉంటే రాష్ట్రం సంతోషంగా ఉంటుంది..వారి సంతోషం మా ద్యేయం. . 15 సంవత్సరాల చరిత్రలో నేడు సువర? అధ్యయం.. జూలై నెలలోనే కేసీ కాలువకు నీటిని విడుదల చేయడం ఆనందం గా ఉంది .. స్వర్గీయ ఎన్టీఆర్ క ృషివల్లే ఎక్కడో వర్షాలు కురిసిన నేడు కెసి కెనాల్ కు నీరు రావడం..గత ఐదు సంవత్సరాలలో కేసి కాలువ మరమ్మత్తు కోసం ఒక్క రూపాయి కూడా వైసీపీ ప్రభుత్వం విడుదల చేయలేదు.. నేడు కెసికాలువకు ఒక కోటి 61 లక్షల రూపాయలతో మరమ్మత్తులు పనులు చేపట్టాం.. రైతులకు నీరు ముందుగా వదలడంలో సకాలంలో పంటలు వేసుకుని మంచి దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంది.. కేసీ కెనాల్ కింద 92,000 ఎకరాల ఆయకట్టు ఉంది.. రెండవ పంట పండించేందుకు అవకాశం ఉంది సహకరించాలని సీఎం గారిని కోరాం.. రాజోలు నిర్మాణం చేపడితే కేసీ రైతులు రెండవ కారు పండించుకునేందుకు అవకాశం ఉంది.. అయితే ఆ నిర్మాణానికి 1500 కోట్ల రూపాయల నిధులు కావాల్సింది.. కొన్ని గ్రామాలను తరలించాల్సిన పరిస్థితి.. భూ సేకరణ చేపట్టాలి.. రాజోలుకు సమానమైన మూడు టీఎంసీల సామర్థ్యం గల అలగనూరు రిజర్వాయర్ మనకు ఉంది.. అలగనూరు సబ్సిడరీ రిజర్వాయర్ ద్వారా కెసి రైతులు రెండవ పంట పండించుకునేందుకు అవకాశం ఉంది.. అలగనూరు రిజర్వాయర్ 100 మీటర్లుకట్ట మరమ్మతులు చేయాలి.. అందుకోసం 35 కోట్ల రూపాయల నిధులు అవసరం అవుతుంది నిధుల ను మంజూరు చేయాలని సీఎం కోరాం.. నిధులు మంజూరు త్వరలోనే అవుతుంది..



# ప్రభుత్వం అందిస్తున్న అభివ ృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

**సి.బెళగల్ పల్లె వెలుగు జూలై 14** సి బెళగల్ మండలం చింతామన్ పల్లి, తిమ్మాన్ దొడ్డి గ్రామాల బూత్ 1,153 నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సువరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాజీ జడ్పీటీసీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్,మండల స్థాయి నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్టులు, యూనిట్ ఇంచార్జులు, ఇతర టీడీపీ ముఖ్య నాయకులు ఇంటింటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు అనే విషయాలను, భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు సిఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో సంక్షేమంలో దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకు ఏడాదికి 34వేల కోట్లు అవుతుందన్నారు. సూపర్ 6 హామీలలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు,



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జన్మదిన వేడుకలు.

## మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చీమల రమేష్ (రాయల్)



**శిరివెళ్ళ: పల్లె వెలుగు**- మండల పరిధిలోని జీనేపల్లి గ్రామంలో వైయస్సార్ కార్యాలయం నందు సోమవారం ఘనంగా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చీమల రమేష్ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి, అడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రజా నాయకుడు , నేటి యువత కు ఆదర్శం అని అన్నారు. భవిష్యత్తు తరాలకు ఆశాకిరణం ,ఆళ్ళగడ్డ అభివ ృద్ధి ప్రదాత మన ప్రియతమ నాయకులు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి (నాని) అన్నకు- రమేష్ కటుంబాల తరపున హ ృదయ పూర్వక జన్మదిన శుభాకాం క్షలు చీమల రమేష్- తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు దొర్నిపాటి ఇజాజ్



**శిరివెళ్ళ :-** మండలంలోని.శి రివెళ్ళ టౌన్ నందు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా దొర్నిపాడు. ఇజాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు సందరరేగా చిన్న పిల్లలకు మిఠాయిలు స్వీట్లు పంచిపెట్టారు. గంగుల నాని మచ్చలేని నాయకునిగా వివక్ష లేని పాలనతో అందరికీ అందుబాటులో ఉంటూ గంగుల రామరాజ్యాన్ని తలపింప చేశారని అన్నారు. ఈ సందరరేగా గంగుల నాని గారు సంపూర? ఆరోగ్యంతో ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఆ దేవుడు కల్పించాలని ప్రార్థించారు.

# విలువలు విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం గంగుల నాని.

### వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**శిరివెళ్ల : పల్లె వెలుగు**–మాజీ ఎమ్మెల్యే గంగుల. బిజేంద్ర జన్మదిన వేడుకలు శిరివెళ్ళ మండల కేంద్రంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయం ఎదురుగా బాణసంచా పేలుస్తూ మిఠాయిలు స్వీట్లు పంచిపెట్టారు. కార్యకర్తలకు స్థానిక ప్రజలకు అల్పాహారం అందించి సేవా భావాన్ని చాటుకున్నారు. అనంతరం వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు బసాపురం అబ్దుల్ సలాం మరియు వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్ ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయం ఎదురుగా హాజరైన అభిమానులు పార్టీ క్యాడర్ మధ్య భారీ కేక్ కట్ చేసి చేశారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం గారిని నాని గారి జన్మదిన వేడుకల సందర్భంగా పట్టు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా బసాపురం అబ్దుల్ సలాం మాట్లాడుతూ విలువలు విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో సుపరిపాలన అందించిన ఘనత గంగుల నాని గారిదని కొనియాడారు. మచ్చలేని నాయకునిగా వివక్ష లేని పాలనతో గంగుల రామరాజ్యాన్ని తలపింప చేశారని అన్నారు. ఆయన జన్మదిన వేడుకలలో భాగంగా పార్టీ నాయకులు ప్రముఖులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావడం జరిగిందని యువత పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని అన్నారు.



జన్మదిన వేడుకల సందర్భంగా గంగుల నాని గారు సంపూర? ఆరోగ్యంతో ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఆ దేవుడు కల్పించాలని ప్రార్థించినట్లు తెలిపారు..

## ఎంపీపీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**శిరివెళ్ళ : పల్లె వెలుగు**– మండల కేంద్రంలోని నూరాణి మసీద్ సమీపంలో గల వసీం ట్రేడర్స్ ఆవరణంలో శిరివెళ్ళ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బీజేంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఎంపిటిసి లు వార్డు సభ్యులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వసీం ట్రేడర్స్ అమీపంలో యువకులు ఉత్సాహభరితంగా జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందరరేగా ఎంపీపీ మాట్లాడుతూ ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల భీజెంద్రరెడ్డి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు. నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలందరికీ ఆత్మీయ బంధువుగా గంగుల నాని సుపరిపాలన అందించారని ఈ సందరరేగా గుర్తు చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
## రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్



**వెల్దండ జులై 14 (వల్ల వెలుగు దినపత్రిక)** %ూణూఖ% విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుమొదటిరోజు వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ లో గల ఈదమ్మ బండ తండా చల్లపల్లి , బొల్లంపల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు తెలుసుకోవడానికి సర్వే చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం కూడా చేయడం జరిగింది. ఈ సందరరేగా %ూణూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ ఈదమ్మ బండ తండా ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, స్కూలుకు పెయింటింగ్ వేయించాలని, బొల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో %శ్రీఖఎ ాజు, ాఱఎతీఖతీఎ% ఇంకా ఇతర సదుపాయాలు కల్పించాలని, చల్లపల్లి బొల్లంపల్లి ప్రాథమిక పాఠశాలల చుట్టూ కూడా ప్రహరీ గోడ నిర్మించాలని, వెల్దండ %వీజూ% గారు కల్వకుర్తి %మీూ% గారు స్పందించి ఈ సమస్యలన్నిటిని పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినోద్, మహేందర్ ,సిద్ధూ,రామ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదలకు సొంత ఇంటి కళ సాకారం

**వెల్దండ జులై 14 (పల్లె వెలుగు దినపత్రిక ):** కాంగ్రెస్ నాయకులు గున్నేల్ల శ్రీనివాసులు

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నే పేదలకు సొంత ఇంటి కల సాకారం అవుతుం దని కాంగ్రెస్ నాయకులు గున్నేళ్ళ శ్రీనివాసులు అన్నారు సోమవారం మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో నిరుపేదలైన దుబ్బ సుగుణమ్మ (సోనీ)కి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గున్నేళ్ళ శ్రీనివాసులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందరరేగా గున్నేళ్ళ శ్రీనివాసులు మాట్లాడారు విడతలవారీగా నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేఇస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వాస్తు ప్లానర్ కేశవులు గౌడ్, మాద్గుల జయరాములు,తెలుగుమళ్ళ బాబు,దుబ్బ లక్ష్మయ్య,సోనీ, బాలమ్మ, పాల్గొన్నారు

## విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీ అసోసియేషన్‌లో కీలక సభ్యుల రాజీనామా



**సరూర్‌నగర్, జూలై 14 (పల్లె వెలుగు దినపత్రిక):** రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలంలోని విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీ వెలోరే అసోసియేషన్ (రిజి.నెం.1454/2015) లో ఇటీవల ఒక ముఖ్య పరిణామం చోటుచేసుకుంది. కాలనీ అభివృద్ధికి విరుద్ధంగా కొందరు కొత్త సభ్యులు పనిచేస్తున్నారన్న కారణంతో అసోసియేషన్‌కు చెందిన సీనియర్ సభ్యులు బాధతో సామూహిక రాజీనామా చేశారు. జూలై 14బీబీబీబీ, 2025న జరిగిన%అయ%. అసోసియేషన్ ప్రత్యేక సమావేశంలో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, %జశీఅఖెవ% ప్రెసిడెంట్ సహా సుమారు 25 మంది సభ్యులు రాజీనామా లేఖకు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మకల శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అమర్ నాథ్ మరియు ప్రవీణ్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్లగౌడ్, వైస్ ప్రెసిడెంట్లు రవీంద్ర రెడ్డి, కృష? తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇతర కమిటీ సభ్యులు కూడా సమావేశానికి హాజరయ్యారు. సభ్యులు మాట్లాడుతూ %--% కాలనీలో సమస్యల పరిష్కారం కోసం, సమగ్ర అభివృద్ధి కోసం కొత్త నాయకత్వం అవసరం అనిపించి, బాధతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో కొత్త కమిటీ ఏర్పడతుందని, కాలనీ అభివృద్ధి కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం ని కలిసిన సింగల్ విండో డైరెక్టర్



**వెల్దండ జులై14 (పల్లెవెలుగు దినపత్రిక):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమూల రేవంత్ రెడ్డిని వెల్దండ మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు ..హైదరాబాదులోని సోమవారం జరిగిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వెంకటయ్యగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.. ఈ సందరరేగా రేవంత్ రెడ్డి భుజం తట్టి వెంకటయ్య గౌడ్ ను అభినందించారు.. అంతకుముందు ఎంపీ మల్లు రవినీ పూలమాలలు వేసి సాల్వాతో ఘనంగా సన్మానించి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..

## ఘనంగా ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు

### మల్లు రవిని శాలువాలతో సన్మానించిన లిమాజీ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష? మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనిళ్ళ సంజీవ్ యాదవ్

**కల్వకుర్తి జులై 14 (పల్లె వెలుగు దినపత్రిక)** ఎంపీమల్లురవిజన్మదినోత్సవంసందరరేగా హైదరాబాదులో ని ఆయనబి నివాసంలో సోమవారం వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష? కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనిళ్ళ సంజీవ్ యాదవ్ ఎంపీ మల్లు రవిని శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయన చేత కేక్ కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ బిఎండి రషీద్ అలీ నారాయణ నాయక్ తోపాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి గారిని కలిసిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**రంగారెడ్డి జిల్లా పల్లె వెలుగు దినపత్రిక** తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పల పల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామంలోని వ్యాపారస్తులు మరియు పెద్దల వద్ద చందాలు వేసుకోని గ్రామ పంచాయతీ యొక్క ట్రాక్టరు ద్వారా తడి పోడి చెత్త సేకరణ చేయడం జరిగింది, దీనిపై వార్తా పత్రికలలో వచ్చిన కథనాలు చూసి జిల్లా పంచాయతీ అధికారి గారు గట్టుఇప్పల పల్లి గ్రామాన్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శి అనిత గారిని సస్పెండ్ చేయడం జరిగింది, దీనిపై బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి గారిని కలిసి పంచాయతీ కార్యదర్శి అనిత గారికి మేము చేసిన చందాలకు ఎటువంటి సంబంధం లేదని ఆమెకు ఈ విషయం మీద సమాచారం కూడా లేదని ఇది కేవలం గ్రామం లో చెత్త సేకరణ జరగక పోతే చూడలేక మేమే ఆ కార్యక్రమం నిర్వహించామని కావున పంచాయతీ కార్యదర్శి అనిత గారి మీద ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసి మళ్లీ విధులలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది, తరువాత ఇదే విషయమై జిల్లా పంచాయతీ అధికారి గారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, బీ ఆర్ ఎస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శిరీష కృష?య్య, బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శరత్ చంద్ర శర్మ, కోండల్ వాల్మీకి, కృష?య్య,, మల్లేష్,యాదయ్య,నర్సిహ్మ, పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగిందిలి



### ప్రతిక్షణం ప్రజల శ్రేయస్సై అడుగేస్తూ నియోజక వర్గాన్ని అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు.

## వైయస్సార్ నాయకులు వంక దారా సుబ్బ సత్యనారాయణ.

**శిరివెళ్ళ: పల్లె వెలుగు**– మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ప్రతిక్షణం ప్రజల శ్రేయస్సు కై ఆళ్ళ గడ్డ నియోజకవర్గం ను అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా వైయస్సార్ నాయకులు వంకాధార సుబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ నాయకులు వంకదార సుబ్బ సత్యనారా యణ వారి చేతులమీదుగా కేక్ కట్ చేసి పంచిపెట్టి, టపాకులు పేలుస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గుర్రప్ప మరియు కోటపాడు యూత్ నాయకులు గ్రామ నాయకులు అభిమాను లు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించిన మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు.
## మెర్వ చిన్న నరసింహారెడ్డి.

**శిరివెళ్ళ: పల్లె వెలుగు**– మండల పరిధిలోని కామినేని పల్లె మేర్వ చిన్న నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రతిక్షణం ప్రజల శ్రేయస్సుకై ఆళ్ళగడ్డ నియోజ కవర్గం ను అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రజా నాయకుడు , నేటి యువత కు ఆదర్శం అని ,ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతనంగా వచ్చిన డీఎస్ఓ కిరణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్ల జిల్లాసంక్షేమ సంఘం

### జిల్లా అధ్యక్షులు ఎల్ల స్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై 14** జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఎస్ఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ ని రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు కార్యవర్గానికి సంబంధించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు అనంతరం డీఎస్ఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రేషన్ కార్డ్ హోల్డర్లకు సకాలంలో సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం చేపట్టినటువంటి సన్న బియ్యం పేదలకు అందేలా డీలర్లే బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం డీలర్ల సమస్యల గురించి అధ్యక్షులు ఎల్ల స్వామి గౌడ్ వివరిస్తూ రేషన్ డీలర్లకు నెలకు ప్రభుత్వం కనీసం 30 వేల రూపాయలను గౌరవ వేతనంగా ఇవ్వాలని, అంతేకాకుండా రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి మాకు వచ్చే బియ్యం బస్తాల లెక్క కాకుండా తూకం వేసి పంపించాలని బస్తాల లెక్క వేయడం వల్ల ఒక్కొక్క బస్టాకు రెండు కిలోల నుండి మూడు కిలోల వరకు తరుగు రావడం వల్ల 100 కింటాల అలాట్మెంట్ ఉన్న రేషన్ డీలరు రెండు కింటాల నుండి మూడు క్వింటాళ్ల బియ్యం వరకు బియ్యం తరుగు రావడం వల్ల అనేక ఇబ్బందుల పాలవుతున్నామని అంతేకాకుండా మాకు దిగుమతి హమాలి ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ఈ సందరరేగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుధమల్ల బాలకిషన్, కొత్తపల్లి పద్మావతి సహాయ కార్యదర్శి బొచ్చు లక్ష్మీ ప్రభాకర్ జిల్లా కోశాధికారి గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి గారిని కలిసిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**రంగారెడ్డి జిల్లా పల్లె వెలుగు దినపత్రిక** తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పల పల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామంలోని వ్యాపారస్తులు మరియు పెద్దల వద్ద చందాలు వేసుకోని గ్రామ పంచాయతీ యొక్క ట్రాక్టరు ద్వారా తడి పోడి చెత్త సేకరణ చేయడం జరిగింది, దీనిపై వార్తా పత్రికలలో వచ్చిన కథనాలు చూసి జిల్లా పంచాయతీ అధికారి గారు గట్టుఇప్పల పల్లి గ్రామాన్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శి అనిత గారిని సస్పెండ్ చేయడం జరిగింది, దీనిపై బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి గారిని కలిసి పంచాయతీ కార్యదర్శి అనిత గారికి మేము చేసిన చందాలకు ఎటువంటి సంబంధం లేదని ఆమెకు ఈ విషయం మీద సమాచారం కూడా లేదని ఇది కేవలం గ్రామం లో చెత్త సేకరణ జరగక పోతే చూడలేక మేమే ఆ కార్యక్రమం నిర్వహించామని కావున పంచాయతీ కార్యదర్శి అనిత గారి మీద ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసి మళ్లీ విధులలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది, తరువాత ఇదే విషయమై జిల్లా పంచాయతీ అధికారి గారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, బీ ఆర్ ఎస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శిరీష కృష?య్య, బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ అద్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శరత్ చంద్ర శర్మ, కోండల్ వాల్మీకి, కృష?య్య,, మల్లేష్,యాదయ్య,నర్సిహ్మ, పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగిందిలి

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది



## అధ్యక్షులు మేకల రాజేందర్ రెడ్డి

**కల్వకుర్తి జులై 14 (పల్లె వెలుగు దినపత్రిక):**ఎన్నో ఏళ్ల బిసి సంఘాల బీసీ నాయకుల వివిధ కుల సంఘాల పోరాట ఫలితమే కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వడానికి ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగిందిలి ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత బీసీ ఉద్యమకారులు చేయాలని నేనే చేసిన అన్నట్టుగా జాగృతి ఉద్యమ ఫలితంగా నేల ముఖ్యమంత్రి ఈ నిర?యం తీసుకోవడం జరిగింది అని చెప్పే క్రమాన్ని ఎండగడుతూ.. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఒక సభలో కవిత గురించి మాట్లాడుతూ తెలంగాణలో సర్వసాధారణంగా ఉన్న ఒక సామెతను ఉటంకిస్తూ చెప్పడం జరిగింది.లి

ఒకవేళ ఆ సామెత వల్ల బాధపడితే నిరసన తెలియజేసే క్రమం వివిధ రకాలుగా ప్రజాస్వామ్యబద్ధంగా ఏదైనా చేస్తే హక్కు కవిత గారికి ఉంది కానీ తన కార్యకర్తలను వసుగల్పి తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం రక్తసిక్తమైన పరిస్థితి బీభత్సమైన సూచించడం నిజంగా రేపు రాబోయే కాలంలో బీసీలందరూ ఏకమైతారేమోన బాధతో భయంతో దాడి చేసినట్టుగా తెలంగాణ బీసీ సమాజం గ్రహిస్తుందిలి ఈ హేయమైన దాడిని కల్వకుర్తి బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ గారి ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించడం జరిగింది , రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యను పారదర్శకంగా విచారణ చేసి చట్టపరంగా ఎమ్మెల్సీ కవితను తెలంగాణ జాగృతి కార్యకర్తలను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం 42 శాతం వాటా స్థానిక సంస్థల్లో తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇవ్వడం స్వాగతిస్తూనే చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతున్నాంలి ఈ మధ్య మీడియా పై కూడా విచ్చల విడి దాడిని ఖండిస్తున్నాంఈ కార్యక్రమంలో బిసి సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా ప్రధాన కార్యదర్శి పి గోపాల్ నాయకులు సదానందం గౌడ్ రమేష్ బాబు శ్రీను రజక సైదులు యాదవ్ , శంకరా చారి , రాజు మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# అశోక్ గజపతిరాజుకు కంగ్రాట్స్ చెప్పిన సీఎం చంద్రబాబు

పూసపాటి రాజకుటుంబీకుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులవడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. "గోవా గవర్నర్ గా నియమితులైన పి.అశోక్ గజపతిరాజుకు హృదయపూర్వక శుభాభినందనలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఇది గర్వకారణం. అశోక్ గజపతిరాజుకు ఇంతటి గౌరవనీయ పదవిని ఇచ్చిన సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి, కేంద్ర క్యాబినెట్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ విశిష్ట పదవిలో అశోక్ గజపతిరాజు గారు విజయవంతం అవ్వాలని, పదవీకాలాన్ని పరిపూర?ంగా నిర్వర్తిస్తారని ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘం సమావేశం

**జూపాడుబంగ్లా జూలై 14 (పల్లె వెలుగు** మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘం కార్యాలయంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సమావేశం నిర్వహించారు. రైతు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షురాలు జంబులామ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల పనితీరు గ్రూపులు సమావేశా%శ్రీ%ల నిర్వహణ,పొదుపులు, అప్పులు, పుస్తక నిర్వహణ, ఓవర్ డ్యూ రికవరి, బ్యాంకు ఎళీలీణాల గురించి చర్చించడమైనది. రైతులు పండించే పంటలు మొక్క జొన్న కొర్రలు, వేరుశెనగ, కందులు ద్వారా మార్కెటింగ్ చేయాలని మరియు వేల్యూ అడిషన్ చేసి అమ్మకాలు చేపట్టాలన్నారు. సబ్ సెక్టర్స్ మొరింగా, మిల్లెట్స్, స్పైసస్, టమోటో, బ్యాంబూ, ఫిషరీస్ పై రైతులకు కావలసిన టార్పాలిన్స్, స్ప్రేయర్స్, చాఫ్ కటర్స్, %ఫీూా% ద్వారా కొనుగోలు చేసి కావలసిన రైతులకు అందించాలని తీర్మానించడం జరిగింది. సభ్యులకు కనీసం 4 నుండి 5 జీవనోపాదులు కాలించాలని చర్చించడమైనది అనంతరం 14 రైతుగ్రూప్ లకు 19 లక్షలు రుణాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెన్న%జజ% , రమేష్ నాయక్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఖైరున్, అకౌంటెంట్, ఫార్మమిత్రాలు బాలస్వామి, విజయభాస్కర్, రైతు గ్రూప్ సభ్యులు పాల్గొనడమైనది.

# మాడుగులలో భారీ చోరీ



మాడుగుల రాజువీ?దిలోని ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. 40 తులాల బంగారం, కిలోన్నర వెండి, రూ.2 లక్షల నగదు అపహరణకు గురైంది. బంధువుల ఇంటికి వెళ్లిన బాధితులకు ఈ విషయం సోమవారం ఉదయం తెలిసింది. దీనికి సంబంధించి బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మాడుగుల రాజువీ?దిలో రిటైర్డ్ ఉద్యోగిని కోడూరు లక్ష్మి, ఆమె కుమార్తె మామిడి రమణమ్మ నివాసముంటున్నారు. అయితే రమణమ్మకు ముగ్గురు కుమార్తెలు ఉండగా, మొదటి ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు అయిపోయాయి. మూడో కుమార్తె పెళ్లి కోసం 40 తులాల బంగారం, కిలోన్నర వెండి సమకూర్చింది. అలాగే రూ.2 లక్షల నగదును బీరువాలో పెట్టింది. కాగా విశాఖపట్నం మల్కాపురంలో ఉంటున్న రమణమ్మ పెద్ద అల్లుడి ఆరోగ్యం బాగోకపోవడంతో వారం రోజుల క్రితం ఇంటికి తాళం వేసి తల్లితో సహా ఆమె అక్కడికి బయలుదేరి వెళ్లింది. అయితే సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో ఆ పక్కనే ఉంటున్న బంధువులు ఫోన్ చేసి ఈ విషయాన్ని రమణమ్మకు చెప్పారు. ఆమె ఇంటికి వచ్చి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, కె.కోటపాడు సీఐ పైడిపినాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగలు ఇంటి తాళాలు విరగ్గొట్టి లోపలకు ప్రవేశించి బీరువాను ఇనుప రాడ్డుతో వంచి చోరీకి పాల్పడినట్టు నిర్ధారించుకున్నారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. బీరువాలోని 40 తులాల బంగారం, కిలోన్నర వెండి, రూ.2 లక్షల నగదు అపహరణకు గురైనట్టు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి.నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం అందించండి..!





## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**వైయస్సార్ కడప జిల్లా, చీఫ్ బ్యూరో జులై 14 : పల్లె వెలుగు** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంత ృప్తిచెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు.. 1)కడప ఇందిరా నగర్ కు చెందిన గౌతమి మా ఇద్దరు పిల్లలు కేంద్రీయ విద్యాలయంలో చదువుకుంటున్నారని, తల్లికి వందనం నగదు జమకాలేదని, మా అర్జీని పరిశీలించి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ వారికి అర్జీ సమర్పించారు. 2)కొండాపురం మండలం ఏటూరు గ్రామానికి చెందిన దీపిక ఇప్పట్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదివేందుకు సీట్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లో అర్జీ సమర్పించారు. 3)ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందిన జయరాజు తమ ఇంటి ముందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు తొలగించకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయాయని, అధికారులు తగు చర్యలు తీసుకొని మురుగు కాలువ వ్యర్థాలను తొలగించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు... రాష్ట్రపతి భవన్ ప్రకటన

టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు.

# పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపాలి.

## జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో జూలై 14 పల్లె వెలుగు** సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తోపాటు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 235 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నందున జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిరీ?త గడువులోగా త్వరితగతిన, నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలన్నారు. నర్సాపురం మండలం యర్రంశెట్టి పాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కూనపురెడ్డి రెడ్డివీర వెంకట విజయ రంగారావు అర్జీని సమర్పిస్తూ, మొగల్తూరు మండలం రామన్నపాలెం పంచాయతీలో 2.20 సెంట్లు ఉందని నరసాపురం సబ్ కలెక్టర్ గారు ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చారని, ఆ స్థలం ల్యాండ్ కన్వర్షన్ నందు చూపించడం లేదని, పలు పర్యాయాలు అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. దయచేసి ల్యాండ్ కన్వర్షన్ అడంగల్ లో చేర్చి న్యాయం చేయాలని కోరారు.పాలకోడేరు మండలం పాలకోడేరుకు చెందిన తొంట రాజమణి అర్జీ సమర్పిస్తూ, తాను తల్లికి వందనం పథకానికి అర్హురాలునని, ఇప్పటివరకు బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ కాలేదన్నారు. పాఠశాలలో అడిగితే ఉచిత సీటులో ఉందని అంటున్నారు. మా పాప భాష్యం లిటిల్ ఛాంప్స్ ఛాన్స్ పాఠశాలలో చదువుకుంటున్నదని ఉచిత సీటులో లేదని, దయచేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. పెనుగొండ మండలం పితానివారిపాలెం గ్రామానికి చెందిన యాంద్ర మోహన్ రావు అర్జీని సమర్పిస్తూ, అనారోగ్య కారణంగా నాకు ఒక కాలు తొలగించారని, సదరం స్లాట్ తీసుకొని సర్టిఫికెట్ తీసుకున్నానన్నారు. తదుపరి తన రెండో కాలు కూడా తొలగించారన్నారు. ప్రస్తుతం ఆరువేల రూపాయల పెన్షన్ తీసుకుంటున్నానని, సదరు వైకల్యమును సదరం సర్టిఫికెట్ తీసుకొనుటకు తిరిగి మరలా స్లాట్ అడగట్లేదని దయచేసి సదరం స్లాట్ రిజిస్టర్ చేయవలసిందిగా కోరుచున్నారు. ఆచంట మండలం ఆచంట గ్రామానికి చెందిన కె.సాల్మన్ రాజు అర్జీ సమర్పిస్తూ తనకు 27 సెంట్లు భూమి ఉందని, సదరు భూమికి సంబంధించిన పాస్ బుక్ కూడా ఉందన్నారు. ఇటీవల సర్వేలో 25 సెంట్లు భూమి మాత్రమే వస్తున్నదని, మిగిలిన రెండు సెంట్లు భూమి కనిపించడం లేదని, దయచేసి సర్వే చేసి తగ్గిన రెండు సెంట్లు భూమిని అప్పగించవలసిందిగా కోరుతున్నారు.

ఆచంట గ్రామానికి చెందిన సాధే కిషోర్ అర్జీని సమర్పిస్తూ తన కుమారుడు ఉదయ్ తేజ్ 6వ తరగతి చదవవలసి ఉందని, తాము కూలి పని చేసుకుంటూ జీవనోపాధి జరుపుకుంటున్నామని, కావున తన కుమారుడను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల. ఎల్ బి చర్ల నర్సాపురం నందు చదువుకొనుటకు అనుమతి మంజూరు చేయాలని కోరారు. పాలకొల్లు మండలం పాలకొల్లు 13వ వార్డుకు చెందిన వానపల్లి జె.జి రామ్ సిద్ధార్థ మానసిక వికలాంగ పింఛను మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




# షేక్ హసీనాకు మరో షాక్.. కుమార్తెను సెలవుపై పంపిన ప్రపంచ ఆరోగ్య సంస్థ

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థలో విధులు నిర్వహిస్తోన్న ఆమె కుమార్తె సైమా వాజెద్ ను సెలవుపై పంపించారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆమెపై అవినీతి కేసులు నమోదు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా ప్రాంతీయ కార్యాలయం ఢిల్లీలో ఉంది. సైమా స్థానంలో డాక్టర్ కేథరీనా బోహ్మ్ తాత్కాలిక బాధ్యతలు స్వీకరించారు. సైమా వాజెద్ డబ్ల్యూహెచ్‌వో ఆగ్నేయాసియా రీజినల్ డైరెక్టర్‌గా ఉన్నారు. అయితే, మీడియా అడిగిన ఓ ప్రశ్నకు, ఆమె ప్రస్తుతం సెలవులో ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారులు సమాధానమిచ్చారు.

# మెగా జాబ్ మేళ సద్వినియోగం చేసుకోండి -కలెక్టర్

**నంద్యాల ప్రతినిధి. జూలై 14 . (పల్లె వెలుగు ):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాదిఖానా, ఆత్మకూరు బస్టాండ్ నందు, నంద్యాలలో జూలై 21న మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నంద్యాల జిల్లా కలెక్టర్ గరాజకుమారి గనియా , డిఆర్ఓ రాము నాయక్ , మున్సిపల్ కమిషనర్ శేషన్న , రాంభూపాల్ రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి. అధికారి శ్రీధర్ రెడ్డి ,జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి సోమ. శివారెడ్డి , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళాకు 11ప్రైవేటు కంపెనీలు అపోలో ఫార్మసీ, టాలెంట్ వర్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ఎంఎస్ కార్పొరేట్ సర్వీసెస్, హ్యాపీ మొబైల్స్, హిటిరో ల్యాబ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఫ్యూచర్ ప్రాపర్టీ, ఆర్ ఎస్ బి ట్రాన్స్మిషన్ ప్రైవేట్ లిమిటెడ్, మహీంద్రా అండ్ మహీంద్రా, మెడ్ ప్లస్ లకు చెందిన హెచ్ ఆర్ ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు.

# సమీక్షా సమావేశం



(శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం జూలై 14 పల్లె వెలుగు) కార్యనిర్వహణాధికారి అన్నిశాఖాధిపతులు, విభాగాల పర్యవేక్షకులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవలసిన ఆయా చర్యలపై చర్చించేందుకు జరిపిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారివారు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రసాదాలను భక్తులు ఎంతో పవిత్ర భావంతో స్వీకరిస్తారని, కావున ప్రసాదాల తయారీని సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. ముఖ్యంగా ప్రతీరోజు ఉండే ఆయా ప్రసాదాలన్నీ కూడా రుచికరంగా ఉండేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఆయా ప్రసాదాల తయారీలో ఆమోదింపబడిన దిట్టాన్ని అనుపరించాలన్నారు. అదేవిధంగా దేవస్థానం కొనుగోలు చేసే సరుకులన్నీ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. ఇంకా వారు మాట్లాడుతూ అన్నప్రసాదాలలోని వంటకాలన్నీ కూడా రుచికరంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వంటకాలలో వాడే కూరగాయలన్నీ కూడా తాజాగా ఉండాలన్నారు. అన్నప్రసాదవితరణ కూడా నిర్దిష్టమైన పద్ధతిలో ఉండాలన్నారు. ముఖ్యంగా వండిన ప్రతి వంటకం ప్రసాదాలు స్వీకరించే ప్రతి భక్తుడికి అందేవిధంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అన్నప్రసాదవితరణలో సమయపాలన పాటించడం కూడా తప్పనిసరి అన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంత్రం వేళలో అల్పాహారాన్ని ఎటువంటి కాలతీతంకాకుండా భక్తులకు అందిస్తుండాలన్నారు. అన్నప్రసాదవితరణ సమయంలో ప్రతి హాలును కూడా సిబ్బంది ఒకరు పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ఆయా ప్రదేశాలలో చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించేవిధంగా సంబంధిత పర్యవేక్షక సిబ్బంది చర్యలు చేపడుతుండాలన్నారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రధానవీధులు, ప్రధానకూడళ్ళు, దేవస్థాన సత్రాలు, కాటేజీలు మొదలైనచోట్ల పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు జరుగుతుండాలన్నారు. అలాగే క్షేత్రపరిధిలోనూ, క్యూకాంప్లెక్సులో గల అన్ని శౌచాలయాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. అన్ని శౌచాలయాలకు కూడా నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. క్షేత్రసుందరీకరణలో భాగంగా అవకాశం ఉన్నచోట్ల ల్యాండ్ స్కేపింగ్ గార్డెనింగ్ అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి. మురళీబాలకృష?, ఎం. నరసింహారెడ్డి, అన్ని శాఖల సహాయ కార్యనిర్వహణాధికారులు, విభాగాల పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదోని పట్టణంలోని నారాయణ గుంత కాలనీలో సుపరిపాలన తొలి అడుగు



ఆదోని పట్టణంలోని నారాయణ గుంత కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం ఉదయం కాలనీలో పర్యటించగా కార్యక్రమానికి వచ్చిన ప్రజాప్రతినిధుల సమక్షంలోనే ఇద్దరు మహిళలు రస్తా విషయంలో కొట్లాట పడడం జరిగింది. అటుగా వెళ్తున్న టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మహిళల కొట్లాటను గమనించి ఎందుకు కొట్లాడుకుంటారు సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.. ఇంతకీ విషయం ఏమిటంటే కాలనీలో ఇంటి ముందర రాస్తా లేకున్నా నడుస్తున్నారని ఒక మహిళ అది ఏం లేదు అని విద్యార్థులు వెళ్తున్నారని మరో మహిళ గొడవ పడడం చూసి ఉమాపతి నాయుడు ఎవరు కూడా కొట్లాడుకోరాదు అని రాజీమార్గంలో వెళ్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ మహిళలకు సూచించారు. అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు ఉమాపతి నాయుడు వెంటనే ఆ మహిళల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఉమాపతి నాయుడు చూపిన చొరువు వల్ల అక్కడ ఎలాంటి కొట్లాట జరగకుండా సమస్య సర్దమనిగింది అని కాలనీలో ఉన్న మహిళలు చర్చించుకున్నారు.

# మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.



## 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం. కెసిఆర్ కుటుంబం పై ఆరోపణలే తప్ప హామీల అమలులో ప్రభుత్వం విఫలం. పార్టీ కోసం కష్టపడ్డవారికి తప్పక గుర్తింపు లభిస్తుంది. బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్.

కేసముద్రం, జులై 14(పల్లె వెలుగు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల అమలు మర్చిపోయి కేవలం కేసీఆర్ కుటుంబంపై ఆరోపణలు చేయడమే పనిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పనిచేస్తున్నారని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వివిధ సమావేశాల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను ఎన్నోసార్లు మాయమాటలకు నమ్మి మోసపోవద్దని చెప్పినా మార్పు కోసమే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకొని ఎన్నో అవస్థలను ఎదుర్కొంటున్నారని, 18 నెలల కాలంలో రాష్ట్రంలో సుమారు 600 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా వారి మరణానికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎలా అయ్యారు ఆత్మ విమర్శ చేసుకోవాలని ప్రశ్నించారు. 14 సంవత్సరాలు పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఎన్నో పోరాటాలు, సకల జనుల సమ్మె, వంటావార్పు లాంటి కార్యక్రమాలు, ఎందరో అమరవీరుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవడం నిజం కాదా? అని ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చుడో... కెసిఆర్ చచ్చుడో అనే నినాదం తోటి చావు నోట్లో తలపెట్టి పోరాడి 1969లో ఉద్యమాలు చేసిన రాని తెలంగాణ కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర ఏర్పాటు ఎవ్వరూ కాదనలేని వాస్తవం కాదా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. 10 సంవత్సరాల పాలనలో ఎన్నో పథకాలతో ప్రజలను అభివృద్ధి పథంలో నడవడం చూసి ఓర్వలేక తెలంగాణ ప్రజలను మోసం చేసి, మాయ మాటలు చెప్పి దొంగ హామీలతో, ఆరు గ్యారెంటీలని చెప్పి గద్దె మీద కూర్చుని మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదని, కాంగ్రెస్ నాయకులు తీరు మార్చుకోవాలని హితవు పలికారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ అభివృద్ధిపై రాష్ట్రంలోని ఏ సెంటర్లో నైనా చర్చకు సిద్ధమని తెలిపారు. తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా చేసి, పోడు భూములకు సైతం రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. పది జిల్లాలుగా ఉన్న వాటిని 33 జిల్లాలుగా ఏర్పాటు చేసి ప్రతి జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయాల ఏర్పాటు, ఎమ్మెల్యేలకు క్వార్టర్లు, విద్యార్థులకు గురుకుల పాఠశాలలు, గ్రామాలలో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనం, నర్సరీల ఏర్పాటు ఇలా ప్రతి అంశంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాలలో యువత, నాయకులు నాకేమీ వచ్చింది అని కాకుండా మా గ్రామానికి జరిగిన అభివృద్ధి ఏమిటనేది చర్చించాలన్నారు. ప్రభుత్వ పథకంలో లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడికి వారి సొంత అకౌంట్లోనే నిధులు జమ చేసేలా ప్రభుత్వం చేసిందని, దళారీ వ్యవస్థను లేకుండా పని చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు హడావుడిగా ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారే తప్ప వాటిని పూర్తి చేసే పరిస్థితులు లేదన్నారు. కొంతమంది నాయకులు పార్టీ పదవులు అనుభవించి స్వార్థంతో పార్టీని తల్లి లాంటి పార్టీని విమర్శించడం తగదన్నారు. అలాంటి వారిని వదిలే ప్రసక్తి లేదని, శంకర్ నాయక్ అంటే ఏమిటో చూపిస్తానని హెచ్చరించారు. మళ్లీ అలాంటి తప్పులు పునరావృత కాకుండా పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఎంతటి వారైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం, వ్యక్తిగతంగా దూషించడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. స్థాయిని మరిచి ఎదుటివారిని విమర్శించడం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, ప్రభుత్వంపై వ్యతిరేకత రాకుండా ఉండేందుకే రైతు భరోసా అమలు చేశారని అన్నారు. ప్రభుత్వ పనితీరుతో కొన్ని గ్రామాల్లో ఎమ్మెల్యేలను ప్రజలే తరిమికొడుతున్నారని, ఎమ్మెల్యేలు స్వతహాగా గ్రామాలలో తిరిగే పరిస్థితి లేదన్నారు. మానుకోట నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని కేసముద్రం మున్సిపాలిటీ ఏర్పాటుకు కృషి చేసింది మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి చెప్పడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. వైయస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. ఇటీవల కేసముద్రం మండల కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి, వివిధ శాఖల మంత్రులు శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరైన వి కాదా అని ప్రశ్నించారు. పదవిలో ఉన్న లేకున్నా ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గ్రామానికి సేవ చేసే నాయకులను గుర్తించి ఎన్నుకోవాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, రావుల శ్రీనాథ్ రెడ్డి, ఊకంటి యాకూబ్ రెడ్డి, గుగులోత్ వీరు నాయక్, మోడెం రవీందర్ గౌడ్, జాటోత్ హరీష్ నాయక్, చిర్ర ఏకాంతం గౌడ్, సట్ల వెంకన్న, అన్నెపాక వెంకన్న, గుంజపడుగు కొమ్మన్న, తార్ సింగ్, వివిధ గ్రామ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారి బోశెట్టి శ్రీనివాస్ దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్



కేసముద్రం, జులై 14(పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామంలో హనుమంతరావు కాలనీకి చెందిన బోశెట్టి శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని శ్రీనివాస్ పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు. బాధితుడి కుటుంబ సభ్యులు మృతుని భార్య నర్సమ్మ, కుమారులు అశోక్, హరిలను ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని దహన సంస్కారాలకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి కాలనీ వాసులు సమ్మిగౌడ్ ను అభినందించారు. సమ్మిగౌడ్ తో పాటు ఎర్రంశెట్టి అశోక్, ఎండి పాషా, నరేష్, సాంబ, ఇమ్రాన్, సురేష్, పవన్, వెంకట్, మహేష్, గణేష్, రంజిత్, శ్రీకాంత్, రమేష్, శేఖర్, దేవా, హరి సింగ్, సన్నీ, శ్రీకాంత్, నాగరాజు, సన్నీ, పాల్గొన్నారు.



# ప్రణయ్ ను పరామర్శించిన మార్కెట్ చైర్మన్



కేసముద్రం, జులై 14(పల్లె వెలుగు): కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన గణపరపు రమేష్ కుమారుడు ప్రణయ్ అనారోగ్యంతో వరంగల్ లోని రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# ప్రజావాణికి 75 ఫిర్యాదులు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు) జూలై 14 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 25, ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతర శాఖలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సేవలు అందించడమే పాలకవర్గ ముఖ్య లక్ష్యం...

**ములుగు మార్కెట్ కమిటి మొదటి పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి...**
**రైతుల సంక్షేమమే ధ్యేయంగా మేము పని చేస్తాం...**
**రైతుల సమస్యలను పరిష్కరించడంలో నేను ఎల్లప్పుడూ ముందు ఉంటా...**
**గత ఏడు సంవత్సరాలుగా పాలకవర్గం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న మార్కెట్ కమిటి...**
**ప్రతి క్షణం రైతులకు అందుబాటులో ఉంటాం..**
**లైసెన్స్ లేని పత్తి కొనుగలుదార్లను నివారించి ప్రభుత్వంమే నేరుగా రైతులు దగ్గర కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం...**




ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 14 : ములుగు జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి కార్యదర్శి సోనియా గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి పాలకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి గారు విచ్చేసి ములుగు మార్కెటును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సందర్భముగా కళ్యాణి గారు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి మార్కెట్ కమిటి పాలకవర్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంది అని, మార్కెట్ కమిటి సమస్యలపై దృష్టి సారించి మార్కెట్ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. అలాగే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. అలాగే లైసెన్స్ లేని పత్తి కొనుగోలు దారుల అక్రమాలను నివారించి, రైతుల దగ్గర నుండి ప్రభుత్వమే పత్తిని కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ సెద సారంగం, గోవిందరావుపేట మండల సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, రసపుత్ సీతారాంనాయక్, కొమరం బాలయ్య, లక్కీ వెంకన్న, ముక్తి రామస్వామి, చెర్ప పగడయ్య, పాలకుర్తి సమ్మయ్య, అర్రెం వెంకన్న, ఆలోత్ దేవ్ సింగ్, పెద్ది రాజ్ కుమార్, పోరిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ... ఐదుగురు మావోలు లొంగుబాటు





**"మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవండి అభివృద్ధిలో భాగస్వాములవ్వండి"**

**ములుగు జిల్లా ఎస్పీ ఎదుట ఐదుగురు నిషేధిత మావోయిస్టులు లొంగుబాటు**

**వీరిలో డిప్యూటీ దళ కమాండర్ ఒకరు**

**ప్రభుత్వ పునరావాస పథకాలపై నమ్మకంతో లొంగుబాటు పరంపర....**

**లొంగిపోయిన నక్సల్స్ కు తక్షణ సహాయం కింద 25000 ఆర్థిక సాయం అందజేత**

ములుగు జిల్లా బ్యూరో : ( పల్లె వెలుగు : జూలై 14 : ములుగు జిల్లా పోలీసులు సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివ ృద్ధి మరియు సంక్షేమం కోసం సంయుక్తంగాచేపట్టిన "పోరు కన్నా ఊరు మిన్న %--% మన ఊరికి తిరిగి రండి" అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హెూదాలలో పనిచేస్తున్న ఐదుగురు సభ్యులు (ఇందులో ఇద్దరు మహిళలు) ములుగు జిల్లా ఎస్పీడాక్టర్ శబరిష్.పి, ఐపీఎస్., సమక్షంలో లొంగిపోయారు. వీరిలో ఒకరు ఏ సీఎం హెూదాలో, నలుగురు పార్టీ సభ్యులుగా ఉన్నారు. ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు, ములుగు జిల్లాలో మొత్తం 73 మంది మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హెూదాల్లోని సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారు. వీరిలో డీవీ సీఎం %--% 03, ఏసిఎం %--% 10, పి ఎం %--% 22, మిలీషియా సభ్యులు %--% 29, ఆర్ పి సి సభ్యులు %--% 01, డి ఏ కె ఎం/ కె ఎం ఎస్ %--% 02, సిఎన్ఎం సభ్యులు %--% 06. వీరందరికీ పునరావాస పథకానికి అనుగుణంగా తగిన సదుపాయాలు ప్రభుత్వం ద్వారా అందించబడుతున్నాయి. మావోయిస్టు పార్టీ రోజు రోజుకూ క్షీణిస్తున్న పరిస్థితిని చూస్తూ, క్రింది స్థాయి క్యాడర్లు పై స్థాయి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ, రహస్య ఉద్యమ జీవితాన్ని వదిలి తాము కూడా కుటుంబాల వెంట శాంతియుత జీవితాన్ని గడపాలని భావిస్తున్నారు. ఇదే కారణంగా ఇప్పటివరకు ములుగు జిల్లాలోనే 73 మంది సాయుధ మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారు. అడవుల్లో ఉన్న ఆదివాసీ గ్రామాల ప్రజలు మావోయిస్టులకు సహకరించడం మానేయడంతో, ఆహార పదార్థాలు కూడా అందక, క్యాడర్ల ఆరోగ్యం క్షీణించిందని తెలుస్తోంది. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి నడవడానికి కూడా శక్తి లేనంతగా శారీరక పరిస్థితి దిగజారినట్టు తెలుస్తుంది. వీరిలో 90% పైగా క్యాడర్లు నిరుపేద ఆదివాసీలు. తమ కుటుంబాల అభివ ృద్ధి కోసం మావోయిస్టు పార్టీని వీడి, ప్రజాస్వామ్య ప్రభుత్వాల మార్గంలో అభివ ృద్ధికి భాగస్వాములవుతున్నారు. ఇది నిజంగా శుభపరిణామం. మావోయిస్టు పార్టీలో ఇంకా ఉన్న సభ్యులకు విజ్ఞప్తి %--% మీరు కూడా "పోరు కన్నా ఊరు మిన్న %--% మన ఊరికి తిరిగి రండి" అనే నినాదాన్ని నమ్మి జనజీవన స్రవంతిలో కలవండి. ఇప్పటివరకు లొంగుబాటు చేసిన 73 మంది సాయుధ సభ్యులకు లక్షల రూపాయల నగదు రివార్డులు, తక్షణ సహాయంమరియు పునరావాస సదుపాయాలు అందించబడ్డాయి. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల అభివ ృద్ధి పట్ల బలమైన నిబద్ధతను ఉన్నది. పోలీసు శాఖ కూడా తన వంతు బాధ్యతగా క ృషి చేస్తున్నది. కర్రెగుట్టల అటవీ ప్రాంతాల్లోని ఆదివాసీలు తమ సంపదను స్వేచ్ఛగా ఉపయోగించుకునేలా పోలీసు శాఖ మరియు కేంద్ర బలగాలు అవసరమైన పోలీసు క్యాంపులు ఏర్పాటు చేయనున్నాయి. ఆదివాసీ ప్రజలకు విజ్ఞప్తి %--% మీరు నమ్మకంతో కానీ, భయంతో కానీ మావోయిస్టులకు సహకరిస్తే, మీ ప్రాంతాలు అభివ ృద్ధి చెందవు. అభివ ృద్ధి కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ప్రజల శాంతియుత జీవనం, అభివ ృద్ధి %--% మా పోలీసు శాఖ ధ్యేయం. ఈరోజు లొంగిపోయిన 05 మంది మావోయిస్టు సభ్యులకు తక్షణంగా ప్రతి ఒక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.1,25,000/- ఇవ్వబడింది. తదుపరి వారి హెూదాల ఆధారంగా మిగిలిన మొత్తం రూ.6,75,000/-ను ఆధార్ కార్డు మరియు బ్యాంక్ ఖాతా వివరాలు అందిన అనంతరం వారి ఖాతాల్లో చెక్కుల రూపంలో జమ చేయబడుతుంది. అని ఎస్పీ తెలిపారు



## చెరువు, కుంటల లెక్కలు తేల్చాలి, హద్దులు నిర్ణయించాలి

**కబ్జాకు గురైనా చెరువు, కుంటలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలి**

**చెరువు, కుంటల కనుమరుగుపై సంబంధిత అధికారులను బాధ్యులను చేసి చర్యలు తీసుకోవాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య విజ్ఞప్తి**



కరీంనగర్ టౌన్:( పల్లె వెలుగు ) జూలై 14 :రాష్ట్రంలో చెరువులు, కుంటల లెక్కలు తేల్చాలని, అక్రమణలకు గురికాకుండా వెంటనే హద్దులు నిర?యించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు విలాసాగరం ప ృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలాచోట్ల చెరువులు, కుంటలు కబ్జాకు గురయ్యాయని, అక్రమణదారులు కొంతమంది రాజకీయ నాయకులు, అధికారుల అండతో నకిలీ పేపర్లు డాక్యుమెంట్లు స ృష్టించి పట్టాలు పొందారని, వాటిపై బ్యాంకు లోన్లు, రైతుబంధు, రైతు భరోసా లాంటి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందుతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఇలా కనుమరుగైన చెరువు,కుంటల లెక్కలు తీసి సంబంధిత అధికారులను బాధ్యులుగా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. చెరువులను, కుంటలను రక్షించే బాధ్యత సంబంధిత అధికారులేనని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చెరువు, కుంటలను గుర్తించి వాటికి హద్దులను నిర?యించాలని ఆయన కోరారు. అక్రమణలకు గురైన చెరువు కుంటలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయాలని, వారికి క్షేత్రస్థాయిలో సహకరించిన రెవెన్యూ శాఖ అధికారులపై, ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్ల చంద్రయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వడ్డీక అనిల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవి గౌడ్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు హరీష్, జిల్లా అధికార ప్రతినిధి నూనె శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు అభిషేక్, జిల్లా నాయకులు మధుకర్, సామాజిక ఉద్యమకారులు కాట్నపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సినీ ఫక్కీలో భర్తను చంపించిన భార్య

యాదాద్రి భువనగిరి జిల్లాలో సంచలన ఘటన చోటు చేసుకుంది. కాటేపల్లి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వామి అనే వ్యక్తి మ ృతి చెందాడు. ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న స్వామిని వెనుక నుండి కారు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన స్వామిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు ఈ ప్రమాదంపై అనుమానం వ్యక్తం చేసి హత్య కోణంలో విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా, భార్యనే ఈ హత్యకు పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితురాలు కారును అద్దెకు తీసుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు.

# కొత్తగూడ మండలంలో యూరియా కోసం రైతులు తిప్పలు.





**యూరియా కోసం క్యూ లైన్ లో ఆధార్ కార్డులు, చెప్పులు పెట్టిన రైతులు...**

**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి**

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జులై 14 : కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులు క్యూ లైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినా కూడా యూరియా దొరకడం లేదని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈరోజు ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడెం మండలంలో పోగుళ్లపల్లి సొసైటీలో గత వారం రోజుల నుండి యూరియా బస్తాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని, రెండు మండలాలు కలిపి ఒకే సొసైటీలో యూరియా బస్తాలు ఇవ్వడం ద్వారా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా దొరకక పొద్దుటి నుండి సాయంత్రం వరకు యూరియా కోసం వేచి చూడాల్సిన అవసరం ఏర్పడిందని రైతులు ఆవేదన చెందుతున్నారని ఆమె తెలిపారు. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో యూరియా దొరకలేని పరిస్థితి ఉందని, రైతులు ఇబ్బందులు పడుతున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటుందని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతును రాజును చేస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పై మండిపడ్డారు. యూరియా బస్తాల కోసం రైతులు రాత్రి పగలు అనే తేడా లేకుండా పడగాపులు కాస్త ఉన్నారని అయినా కూడా యూరియా దొరకడం, లేదని రైతులు మనోవేదనకు గురవుతున్నారని ఆమె తెలిపారు. వారం రోజుల నుండి వస్తున్నా పలువురు రైతులకు యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని పొద్దున వస్తే ఇప్పటికీ యూరియా ఇవ్వలేదని అన్నారు. 15, 20 ఊర్లకు కలిపి ఒకే దగ్గర యూరియా ఇస్తే ఇబ్బంది అవుతుంది.. ఏ ఊరి వాళ్ళకి ఆ ఊరిలో యూరియా ఇస్తే ఇబ్బంది రాదని ఆమె తెలిపారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మాట్లాడుతూ రైతులు అర్ధరాత్రి రెండు గంటలకు లేచి 40 కిలోమీటర్ల నుండి రెండు మూడు రోజులగా వస్తున్నారని అయినా యూరియా దొరకడం లేదని,ఇంటిదగ్గర పనులు వదులుకొని యూరియా కోసం లైన్లో నిలబడడమే తప్ప యూరయా బస్తాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. పలువురు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల బదిలీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను రాష్ట్రపతి ఆమోదించడంతో కేంద్ర న్యాయశాఖ బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఝార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎం. ఎస్. రామచంద్రరావును త్రిపుర హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ కే. ఆర్. శ్రీరామ్‌ను రాజస్థాన్‌కు, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ మణింద్ర మోహన్ శ్రీవాస్తవను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ బట్టు దేవానంద్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన గతంలోనూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు.

## ఆ స్టంట్ చేయొద్దని రాజును హెచ్చరించారు... కానీ అతడు వినలేదు: హీరో విశాల్

నాగపట్నం జిల్లాలో తమిళ చిత్రం వెట్టువం షూటింగ్ సెట్‌లో జరిగిన ఓ ఘోర ప్రమాదంలో ప్రముఖ స్టంట్ మేన్ ఎస్ఎం రాజు ప్రాణాలు కోల్పోయాడు. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన కారు టాప్లింగ్ స్టంట్‌ను ప్రదర్శిస్తుండగా ఈ దురెటన జరిగింది. ఈ ఘటన తమిళ చిత్ర పరిశ్రమలో స్టంట్ కళాకారుల భద్రతకు సంబంధించిన ఆందోళనలను మరోసారి తెరపైకి తెచ్చింది. సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఉన్న నటుడు విశాల్ ఈ ఘటనపై స్పందించారు. "రాజు నాకు గత 20 ఏళ్లుగా తెలుసు. ఈ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది" అని భావోద్వేగంతో చెప్పారు విశాల్. "అతని కుటుంబానికి సహాయం చేయడం నా బాధ్యత. రాజుకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారికి మేము ఎలాంటి సహాయం చేయగలమో ఆలోచిస్తున్నాం" అని తెలిపారు. "ఈ స్టంట్ సన్నివేశం ఒక పెద్ద యాక్షన్ బ్లాక్‌లో భాగంగా ఉంది, ఇందులో కారు బోల్తా కొట్టే స్టంట్ ఉంది. ఈ స్టంట్‌కు కచ్చితమైన లెక్కలు, భద్రతా జాగ్రత్తలు అవసరం. అయితే, ఈ స్టంట్ చేయవద్దని రాజుకు స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ సూచించారు. ఇది సాధారణ స్టంట్ కాదని, తాను కానన్ బ్లాస్ట్‌తో స్టంట్‌ను పూర్తి చేస్తానని దిలీప్ చెప్పారు. కానీ రాజు వినలేదు. తానే స్వయంగా ఆ స్టంట్ చేస్తానని పట్టుబట్టాడు" అని విశాల్ వివరించారు. స్టంట్ తర్వాత రాజు ఒంటిపై గాయాలు కనిపించలేదని, కానీ అతనిలో చలనం లేదని విశాల్ తెలిపారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అక్కడ అతన్ని మ ృతుడిగా ప్రకటించారని వివరించారు.

## దశాబ్దకాలం తరువాత తిరిగిన దశ. పేదల కళ్ళల్లో వెలుగులు

**ముసినిపల్లి కుమార్ గౌడ్, ములుగు డీసీసీ స్పోక్స్ పర్సన్.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) : జూలై 14 : ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ముసినిపల్లి కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ దాదాపు పది సంవత్సరాలు బిఆర్ఎస్ కర్కశ పాలన నుండి ఇప్పుడిప్పుడే మన రాష్ట్ర ప్రజలు విముక్తి పొందుతున్నారని 10 సంవత్సరాల నుండి ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని దౌరాగ్యే పాలన అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి విడుదల పొందినందుకు నేడు ప్రజలందరూ పండుగ చేసుకుంటున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులను ఇవ్వడానికి సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డులను రేపు లబ్ధిదారులకు అందజేయనున్నారు. మొదటి విడతగా దాదాపు 2 లక్షల 40 వేల పైచిలుకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. పదేళ్ల క్రితం ఎన్ ఎఫ్ ఎస్ ఏ 55 లక్షల కార్డులు మంజూరు చేసింది అప్పటినుండి ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు గత ప్రభుత్వం. ఆ తర్వాత మళ్లీ ఇదే మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను ఇవ్వనున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీన పేద వర్గాల ప్రజలు అందరు కూడా హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు క ృషిచేసిన మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క మిగతా మంత్రిమండలి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒకటి మిస్సయింది: చిర్ల జగ్గిరెడ్డి

అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు గౌరవం మరియు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు పార్టీ అధిష్టానం నిర?యం తీసుకున్నట్లు ప్రకటించారు. గతంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను గౌరవించడంలో కొన్ని లోటుపాట్లు జరిగాయని, అయితే ఈసారి వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యకర్తను గౌరవించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, "అదేదో సినిమాలో క్యారెక్టర్ చెప్పినట్టు, గతంలో మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒకటి మిస్సయింది.

# కొప్పర్తి గ్రామ పంచాయతీలోని జగనన్న కాలిని లేఔట్ లో మౌలిక వసతులు కల్పించాలి

## ఆర్ఎంపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య డిమాండ్

**కడప ఇన్చార్జ్ జూలై 14పల్లె వెలుగు** సోమవారం కడప కార్పొరేషన్ లో జరిగిన గ్రీవెన్స్ లో రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ కు ఆర్ఎంపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల రమణయ్య వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ కొప్పర్తి జగనన్న కాలనీలలో మౌలిక వసతులే న వీధిలైట్లు తాగునీరు రోడ్లు ఏర్పాటు చేయాలి గత ప్రభుత్వం పత్తిస్నాత్మకంగా ఇండ్లు లేని పేదలందరికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో కడప నగరం కార్పొరేషన్ పరిధిలో కొప్పర్తి జగనన్న లేఅవుట్లో దాదాపుగా ఆరువేల ఇండ్లను ఇవ్వడం జరిగింది దాదాపుగా నాలుగు వేలు ఇండ్లు పూర్తయినాయి అప్పో సప్పో చేసుకొని ప్రైవేటు వడ్డీ వారి దగ్గర మూడు రూపాయలు నాలుగు రూపాయలు వడ్డీలకు తెచ్చుకొని ఇల్లు పూర్తి చేసుకున్న ఇంట్లో ఉండడానికి మౌలిక వసతులు లేక తాగునీరు తెచ్చుకోవాలంటే ఐదారు కిలోమీటర్లు పోయి తెచ్చుకోవాలి అక్కడ బోర్లు ఉన్నా కూడా బోర్లను ఉపయోగించుకునే దానికి లేకుండా విద్యుత్ కనెక్షన్లు పైప్ లైన్ లను తొలగించి ఎక్కడ పడితే అక్కడ పడవేశారు అని అన్నారు వీధిలైట్లు ఉన్నాయిగానీ నిరుపయోగంగా ఉన్నాయి వాటికి కనెక్షన్లను తొలగించారు రాత్రిపూట అయితే అరణ్యంలో ఉన్నట్లు ఉంటుంది చుట్టూ పొలాలు కావున అడవి జంతువులు పాములు తేళ్లు ఎక్కడ వస్తాయ భయభ్రాంతులకు గురవుతూ బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు ఇప్పటికే కొంతమంది జీవనం కొనసాగిస్తున్నారు వారికి వాటర్ కోసం రెండు రోజుల ఒక వాటర్ ట్యాంక్ తెచ్చుకోవాలంటే 400 రూపాయలు వెచ్చించాలి ఈ బారాన్ని భరించలేక ఈ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు వర్షము వస్తే ఈ రోడ్డు లో నడవడం ఆటోలో బైకు గాని పోవాలి అంటే చాలా కష్టం కాలనీ ని పరిశీలించి మాకు న్యాయం చేయండి గ్రామ ప్రజలు కోరుతున్నారు అని వారు తెలియచేశారుఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్కడ నివసిస్తున్న ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పిపించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీ లలో నివసిస్తున్న ప్రజలకు మెయిన్ రోడ్డు నుండి కాలనీ లోపలికి వెళ్ళాలి అంటే చీకటి పడితే దారిలో ఏముంటాయో తెలియక వారి బాధలు ఎవరికి చెప్పుకోలేక లబోదిభోమంటూ రోడ్డు వస్తే లేక ఎటువంటి రవాణా సౌకర్యం లేక చాలా అవస్థలు పడుతూ ఉంటే అటు కార్పొరేషన్ అధికారులు ఇటు రెవెన్యూ యంత్రాంగం పట్టినట్లు చూస్తూ ఉండడం చాలా హాస్యాస్పదం.ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి వారికి రవాణా సౌకర్యం మరియు మెయిన్ రోడ్డు నుండి జగనన్న కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఈ సందరరేగా వారు తెలియజేశారు లే జగనన్న కాలనీలో నివసించే ప్రజలందరినీ ఏకం చేసి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఈ సందరరేగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిఐ జిల్లా కార్యదర్శి కొదవటికంటి నాగరాజు మరియు కడప నగర నాయకులు రమేష్, సుబ్బరాయుడు , మల్లారెడ్డి, రవి, లక్ష్మీదేవి, నాగ మునెమ్మ, రమాదేవి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు




# వర్షం కోసం...ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి– నంది పత్రిక :** వర్షం కోసం సప్త నదుల సంగమేశ్వరం ఆలయం ప్రాంగణంలోని గంగ దేవికి ఎర్రమఠం గ్రామస్థులు సోమవారం వర్షం కోసం పూజలు నిర్వహించారు. గ్రామంలో గతంలో కురిసిన వర్షాలకు రైతులు మొక్కజొన్న, పత్తి తదితర పంటలు సాగు చేశారు. పంటలు సాగు చేసినప్పటి నుంచి సరైన వర్షం కురవకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామస్థులంతా కలిసి వర్షం కోసం సప్తనది జలలతో గంగమ్మ దేవికి 101 బిందెల నీటితో జలాభిషేకం నిర్వహించారు. అభిషేకం మంగళహారతులతో వర్షం కోసం భజన చేస్తూ వరుణ్ దేవుని వేడుకున్నారు.



## కలెక్టర్‌ను కలిసిన నగరపాలక నూతన కమిషనర్

**కర్నూలు నంది పత్రిక...** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషను నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, కలెక్టర్‌కు కమిషనర్ పుష్పగుచ్ఛం ఇచ్చి, నగరాభివృద్ధిపై చర్చించారు.



# పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి



- కొనుగోలు కేంద్రాలను పెంచాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఒక 1 కేజీ నుంచి 20 క్వింటాల పొగాకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్ గా కొనుగోలు చేయండి..పెద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని సూచన
- వీలైనన్ని గోడౌన్స్ ను పెంచండి...అవసరమైతే ప్రైవేట్ గోడౌన్స్ అద్దెకు తీసుకోండి
- రైతులకు నష్టం వాటిల్లకుండా పటిష‘ చర్యలు చేపట్టాలని సూచించిన మంత్రి అచ్చెన్న

**గుంటూరు –చీఫ్ బ్యూరో జులై 14 పల్లె వెలుగు** మార్క్ ఫెడ్ ద్వారా చేపట్టిన పొగాకు కొనుగోళ్ల వేగాన్ని మరింత పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సోమవారం గుంటూరు రూరల్ ప్రాంతంలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పొగాకు సాగుచేసే ప్రాంతాలైన ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్ లు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పర్చూరు ఎమ్మెల్యే ఎలూరి సాంబశివరావు, వ్యవసాయ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులతో పొగాకు కోనుగోళ్లపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందరరేగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 2024–25 సంవత్సరంలో నల్లబర్లీ పొగాకు 80 మిలియన్ కిలోల ఉత్పత్తి జరిగిందన్నారు. 22 పొగాకు కంపెనీలు 36.00 మిలియన్ కిలోల పంటను కొనుగోలు చేసాయని అన్నారు. ఈ నెల 21 నుండి సన్న, చిన్నరైతులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు యాప్ లో నమోదు కాబడని పొగాకు రైతులందరికి లబ్ధి చేకూరేలా మార్క్ ఫెడ్ అధికారులు, సిబ్బంది కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. ప్రతి రైతు దగ్గర కేజీ పొగాకు కూడా మిగలడానికి వీల్లేదని, జూలై నెలలో కనిష్టంగా 1 కేజీ నుంచి గరిష‘ంగా 20 క్వింటాల పొగాకు వరకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్ గా పొగాకును కొనుగోళు చేయాలని అధికారులను సూచించారు. చిన్న రైతులకు తోడ్పాటును ఇవ్వటంతో పాటు పెద్ద రైతుల వద్ద కూడా త్వరితగతిన పొగాకు కొనుగోళ్లు పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైన మేర కొనుగోళ్ల కేంద్రాలను పెంచాలని, గోడౌన్స్ సరిపోకపోతే ప్రైవేట్ గోడౌన్స్ ను అద్దెకు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద నుండి గోడౌన్స్ కు పొగాకును తరలించేందుకు రవాణా ఖర్చుల వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్న విషయాన్ని కలెక్టర్లు మంత్రి దృష్టికి తీసుకురాగ వెంటనే మంత్రి స్పందిస్తూ కేంద్రాల నుండి గోడౌన్స్ వరకు అయ్యే రవాణా ఖర్చు వలన రైతులు ఇబ్బందులకు గురి అవ్వకూడదని, ఆ ఖర్చును కూడా మార్క్ ఫెడ్ భరిస్తుందని కలెక్టర్లకు హామీ ఇచ్చారు. కొనుగోలు యాప్ లో నమోదైన రైతుల వద్దనే కాకుండా నమోదు కానీ రైతుల వద్ద కూడా పొగాకును కొనాలని అధికారులకు తెలిపారు. రేపటి నుండి రైతులకు సమాచారం చేరవేసే పనిలో అధికారులు ఉండాలని, ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు జరగాలని, వచ్చే సోమవారం నుండి నూతన ప్రణాళిక ప్రకారం కొనుగోళ్లు యధావిధిగా జరగాలని మంత్రి అచ్చెన్న తెలిపారు. రానున్న సీజన్ లో రైతులు పొగాకుకు ప్రత్యామ్నాయంగా వేరే పంటలను వేయాలని అందుకు వ్యవసాయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



**రైతులకు అందుబాటులోకి ఎరువులు** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 1276 ఆర్ ఎస్ కే , (రైతు సేవా కేంద్రం) పీఏసీఎస్ లలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఎరువులు వాడకం ఎక్కువ ఉన్న ప్రాంతాలను గుర్తించి మరిన్ని ఆర్ ఎస్ కే ల ద్వారా ఎరువులను రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పటిష‘ చర్యలు చేప్డట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీల్లీరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మార్కెటింగ్ డైరెక్టర్ సునీత, వ్యవసాయ, మార్క్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**అమరాపురం నంది పత్రిక.న్యూస్ జులై 14:** మండల పరిధిలోని కెంకెర గ్రామం నందు ఎస్సీ కాలనీ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల పాల్యం తిప్పేస్వామి, శివన్న, భరత్, పాండురంగప్ప, భూత్ ఇంచార్జ్ మంజునాథ్, కార్య నిర్వహణ కార్యదర్శి నారాయణ, శేఖర్ ఆధ్వర్యంలో వారి సన్నిహితులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, రైతు సంక్షేమం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల ఆగస్టు 15 నుండి ప్రారంభించే కార్యక్రమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు అవగాహన కల్పించాలి




**మహానంది జూలై 14 (నంది పత్రిక):–** పేదరిక నిర్మూలన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తహాశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీలు వీఆర్వోలతో %ూ%4 సర్వేపై సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.బంగారు కుటుంబాలకు మార్గదర్శిలు చేయూత అందించేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,ఎంఈఓ రామసుబ్బయ్య,ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పవన్ కుమార్, పాల్గొన్నారు.

# చెరుకూరి వారి భూ దోపిడీ లో మాయాజాలం..100 కోట్లు విలువైన భూములు

**దాదాపు వంద కోట్ల రూపాయల భూముల హస్తగతం.**
**అధికారుల్ని భయపెట్టి, మభ్యపెట్టి రికార్డులను తారుమారు చేశారు.**
**అర్మికోటాలో ఎన్ని సార్లు భూము లు పొందుతారు.**
**చెరువు పంట కాలువల ఆక్రమణ తొలగించు.**
**నీటి సంఘం చైర్మెన్ కు సవాలు**

**పోరుమామిళ్ల జూన్ 14 పల్లె వెలుగు** తనకున్న దన,కండ,రాజకీయబలానికి, మాయలకు అడ్డవ్వరొస్తారు వచ్చినా తట్టుకోగలరా అనే ధైర్యం తో తెలుగుదేశం పార్టీ అధికా రాన్ని అడ్డుపెట్టుకొని ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ పాగా వేసి భూదోపిడికిశ్రీకారంచుట్టిఅధికారులను నయానో,భయానోభయపెట్టి, మభ్య పెట్టి, ప్రలోభపెట్టితనదారిలో కి తెచ్చుకొనిరాత్రికి రాత్రికిరికార్డులు తారుమారు చేసి రిజిస్ట్రేషన్లు చేసి భూఆక్రమణలు,కబ్జాలకు తెరలేపి వారి సొంతంచేసుకోవడంచెరుకూరి వారిభూమాయఅనివైస్సార్సీపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారా యణ రెడ్డి ఆగ్రహంవ్యక్తం చేశారు. ఆయన తన స్విమ్మింగ్ పూల్ ఆవ రణలోమీడియాసమావేశంజరిగింది.ఈసందరరేగాఆయనమాట్లాడుతూకమ్మవారిపల్లిగ్రామానికి చెందిన అది ప్రభుత్వ చెరుకూరివాళ్ళుఖాళీ స్థలంకనిపిస్తేచాలు అక్కడఆక్రమణలకుశ్రీకారం చుట్టి భూ రికార్డులు తారుమారుచేసిఇప్పటి వరకుచెరుకూరి వారి భూదోపిడీ మాయలో దాదాపు 100కోట్లువిలువచేసేభూములుఉన్నాయన్నారు.కడపజిల్లా పోరుమామిళ్లమండలంరంగసముద్రం గ్రామపంచాయతి లోని కమ్మవా రిపల్లిగ్రామానికిచెందినరంగసముద్రం చెరువు ఆయ కట్టు చైర్మెన్ గా ఉన్న చెరుకూరి వీర చెంద్రాయుడు భూ ఆక్రమణలులేకుండాతొలగించా లని,లేకుంటే నిరాహారదీక్ష చేస్తామనిఇస్తున్నారన్నారు.మొదటనీచెరుకూరివారి100కోట్లభూ ఆక్రమణ,దోపిడీ ని భయటకు తీసి ఆతర్వాతమిగిలి న వారిని తీసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.తెల్లరేషన్ కార్డు కూడా నొచుకొని కోట్ల రూపాయల క్లాస్ 1 కంట్రాక్టర్ అయిననీఅంతులేని భూ దోపిడీఅందరికీతెలియదాఅన్నారు.

**నీ భూ బాగోతం ఒకసారి చూడు:** రంగసముద్రం గ్రామ రెవెన్యూపొలం లో సర్వే నెంబర్ 75 లో 3.22ఎకరాలు దాదాపు 5 కోట్లురూపాయలు విలువ చేసే 2017అసైన్మెంట్ లో డికేటి పట్టాలుపొందినట్లుఅడంగల్, 1బిలు చెబుతున్నాయన్నారు.నీవు ఎలా అర్హుడవు అవుతావు ?అని ప్రశ్నించారు.సర్వేనెంబర్ 419లో 0.74 సెంట్లు అనువంశికం కిందఆన్ లైన్ లో ఎక్కించారు. అలాగే 432 లో 0.94 సెంట్లు అను వంశికం కింద ఆన్ లైన్లోఎక్కించారు.ఇదిచుక్కల భూమి కాదా? నీకు ఎలా అనువంశి కం అవుతుంది?. మీ అన్న అయినా చెరుకూరి చెన్నకృష?య్యతండ్రిచెన్న కేశవులు సర్వే నెంబర్ 62,63 లలో దాదాపుగా 80 కోట్ల రూపాయలు విలువచేసేభూములనుతారుమారు చేసి రికార్డులలోడికేటి భూములను మాజీసైనికోద్యోగిచాటకొండునాగరాజు తండ్రి సూరయ్య అను వ్యక్తిపేరు మీదికి 04-07-2019 లో ఆన్ లైన్ లో మార్పించిఎన్ఒసికి,తాహాశీల్దార్ల తో కుమ్మక్కైలక్షలరూపాయలుఇచ్చి 2019 లో ఆన్ లైన్ లోకి ఎక్కించిన వెంటనే 10 సంవత్సరాల సీనియా రిటీ ని పెట్టి ఎన్ఒసి కాపీలు ఆర్డీఓ ని బురిడి కొట్టించలేదా? జిల్లా మేజిస్ట్రేట్ అయిన జిల్లా కలక్టర్ కి ఇదో మీ భూమి రికార్డులలో వివరా ల్లోకి పోతే 10-10-2012నుంచిఆన్ లైన్ లో డికెటి గా చెరుకూరి చెన్న కృష?య్య పేరుమీద ఉన్న భూమిని మజీ సైనికోద్యోగి నాగరాజుతండ్రి సూరయ్య పేరుమీదకు రిజిస్ట్రేషన్ చేసినా దానిలో నీ పాత్రలేదాఅలాగే సుందరయ్య కాలనీకి దక్షిణ భాగాన ఉన్న సర్వేనెంబర్ 136-5 లో మాజీ సైనికోద్యోగి సి. నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో 5-00 ఎకరాలు ఆర్మీ కోటాల్లో భూములుపొందియున్నారు. ఈభూమి మీద చెరుకూరి చెంద్రాయుడు ‘పేరుతో మామిడి చెట్టు, 15%ఇ%30 అడుగుల పొడవున వేసియున్నారు.



## పిఎం జన్ మన్ ద్వారా మారుమూల గిరిజన ఆవాసాల అభివృద్ధి




**ఏలూరుచీఫ్ బ్యూరో, జూలై , 14 : నంది పత్రిక** గిరిజనుల అభివృద్ధికి కొరకు నిర్దేశించిన మారుమూల గిరిజన ఆవాసాల అభివృద్ధి (పి .ఎం. పి .వి.టి. జి.) పథకం కింద మంజూరైన పనులను ఆగష్టు, 15వ తేదీలోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి జన్ మన్ , దార్తి ఆభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ పథకాల పనుల ప్రగతి పై ఐ. టి డి. ఏ .,ఆర్ అండ్ బి., పంచాయతీరాజ్,హౌసింగ్ , బిఎస్ఎన్ ఎల్.,గిరిజన సంక్షేమం,ఆర్ డబ్ల్యూ ఎస్.,విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల జిల్లా అధికారులతో సోమవారం సాయంత్రం జూమ్ కానూరేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. గిరిజన ప్రాంతాలలోని పేదప్రజలకు మంజూరు చేసిన గృహాల నిర్మాణాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. రహదారి సౌకర్యాలు, వైద్య సదుపాయాలు కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల భవనాల నిర్మాణ పనులు, అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ, ఆగష్టు, 15వ తేదీ నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన ప్రాంతాలకు మంజూరైన రహదారులు, త్రాగునీటి సౌకర్యాలు, తదితర మౌలిక సదుపాయాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి కుళాయి అందించే కార్యక్రమం లో ప్రతీ ఇంటికి కుళాయి అందించే పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో మరింత మెరుగైన సమాచార వ్యవస్థను అందించేందుకుగాను అవసరమైన సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటుచేసేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని, టవర్ల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఐ. టి డి ఏ . పిఓ రాములు నాయక్, ఆర్. డబ్ల్యూ. ఎస్. ఎస్ఈ త్రినాథ్ బాబు, ఈపిడిసిఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు, గృహ నిర్మాణశాఖాధికారి సత్యనారాయణ, ఆర్ అండ్ బి., ఐసిడిఎస్., సమగ్ర శిక్షా అభయాన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com